సంపుటం 11 సంచిక 259 100890 స్థాపితము 1925 సంచిక నెం H నం 45

గోలకొండపత్రిక

హైదరాబాద్ 17-8-1958 ఆదివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం ఏ.

8 పేజీలు 7 నయాపైసలు

తిరుపతికి రు. 15 లక్షలతో ఆస్పత్రి

హైదరాబాద్, ఆగస్టు 16

తిరుపతిలో రు. 15 లక్షల వ్యయంతో "రామవారాయణరుయా" ఆస్పత్రిని ఏర్పాటుచేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతించినది. రాబోవు దశలో ఈ ఆస్పత్రిలో మరిన్ని సౌకర్యాలు కలుగజేయుటకు ప్రభుత్వమే ఈ ఆస్పత్రిని నిర్వహించనుంది. ప్రస్తుతం తిరుపతిలోగల ఆస్పత్రి స్త్రీలు పిల్లల వైద్యశాలగా మార్చబడుచున్నది.

తిరుపతిలో ఆస్పత్రి నిర్మాణానికి బొంబాయికి చెందిన దాత రామ్ వారాయణ రుయా రు. 5 లక్షల భూరి విరాళాన్ని తిరుపతి దేవస్థానం వారికి ఇచ్చారు. మిగతా 10 లక్షలు దేవస్థానం ఇచ్చి ఈ ఆస్పత్రి నిర్మాణానికి పూనుకొంటున్నది.

పచుపుల వేలం

ఆంధ్రప్రదేశ్ హైదరాబాదులో (హిమాయత్ సాగర్) రాష్ట్రప్రభుత్వ కార్యదర్శి ప్రభుత్వం మరియు ప్రణాళికాసంఘము గంధం 18 ఆగస్టు 1958 ఆదివారము మధ్యాహ్నం 12 గం॥ వారి వేలం జరుపబడును. దిగువని [illegible] అవసరాలతో నవీన అవేరములగు పచుపులు వేలమునకు సిద్ధముగా నున్నవి. సంప్రదించండి.

ఫోన్ నెం. [illegible]

కేంద్ర రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల వేతనాలలో వ్యత్యాసం

గ్రామీణ వైద్య సౌకర్యాల విస్తరణ

స్వల్ప వ్యయంతో ఆచరణ సాధ్యమైన పథకం

హైదరాబాద్, ఆగస్టు 16

గ్రామీణ ప్రాంతాలకు మరి వైద్యుల కొరతను తీర్చి గ్రామ ప్రజల ఆరోగ్యపరిరక్షణకు ఆంధ్ర ఆయుర్వేద బోర్డు అధ్యక్షులు డాక్టర్ ఎ.లక్ష్మీపతిఒకపథకాన్ని సూచించారు.

గ్రామీణ వైద్య సౌకర్యాల విస్తరణకై మార్గాల అన్వేషించుటకు ఏర్పడిన స్పెషల్ కమిటి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రతి గ్రామంలో ఆయుర్వేద వైద్యులు ఉన్నారని వీరిని ప్రభుత్వం గుర్తించాలని ఆయుర్వేద గురుకులము ప్రోత్సహించాలని అడవులలో ఇతర స్థలాలందు పెరిగే వనౌషధులఉపయోగించుకోవాలనిపేర్కొన్నారు శ్రీ లక్ష్మీపతి.

డాక్టర్ లక్ష్మీపతి తమప్లానుచాలా సులభము ఆచరణ సాధ్యమైనదని గ్రామాలలోని దేశీయ వైద్యులకు కొద్దిపాటి శిక్షణను ఇవ్వడం చాలునని వ్యాధిచికిత్సకన్నా వ్యాధులనిరోధానికి ఎక్కువ ప్రాముఖ్యము ఇచ్చి ఆ విజ్ఞానాన్ని ప్రచారం చేయాలని ఇందుకని పది అంశాలతోకూడిన ఆరోగ్య యాత్ర కార్యక్రమాన్ని సిద్ధం చేశామని అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఫుట్ బాల్ పోటీ

రెండుటీములు చెరిరెండుగోల్సు సాధించడంతో ఆట డ్రాగా

హైదరాబాద్, ఆగస్టు 16

భారత స్వాతంత్ర్య పతాకవార్షికోత్సవ సందర్భంగా గోషామహాల్ పోలీస్ స్టేడియంలో గవర్నర్ 11. ముఖ్యమంత్రి 11 జట్ల మధ్య ఫుట్ బాల్ పోటీ జరిగినది. అసంఖ్యాక ప్రేక్షకజనం ఈ ఫుట్ బాల్ పోటీని ఆసక్తితో తిలకించినది.

సరిగా 5-15 నిముషాలకు ఫుట్ బాల్ ఆట ప్రారంభమైనది. ముఖ్యమంత్రి గవర్నర్ లకు రెండుజట్టుల్లోని ఫుట్ బాల్ ఆటగాళ్లు పరిచయం కావించబడినారు. గంటసేపు జరిగిన ఈ పోటీలో రెండుజట్లు సమఉజ్జీగానే ఆడి చెరిరెండు గోల్సు సాధించడంతో ఆట డ్రాఅయినది. గవర్నర్ టీములో మొయిన్, ముఖ్యమంత్రి టీములో లాయక్ యూసుఫ్ లు గోలుల సాధించారు.

శ్రీమతి సరోజినీ నాయుడు రెండు టీముల లోని ఆటగాళ్లకు బహుమానములపంచి పెట్టినది. తర్వాత బాణసంచా కాల్పులు జరిగినవి.

అహ్మదాబాద్‌లో 7 గురు కౌన్సిలర్ల రాజీనామా

ఉత్సాహం లేకుండా స్వాతంత్ర్యోత్సవాలు

అహ్మదాబాద్, ఆగస్టు 16

మృతవీరుల స్మారక చిహ్నాలు నిర్మించిన అందుకు అహ్మదాబాదులో అల్లర్లు రేగిన నిన్నటికి నాల్గు దినాలైంది. నిన్న స్వాతంత్ర్యదిన సందర్భంగా పెద్ద అల్లర్లు మాత్రం జరుగలేదు. నడియాడ్‌లో 12 బాంబ్ల బాష్పవాయువును పోలీసులు ప్రయోగించారు; 5 గురు పోలీసులు గాయపడ్డారు.

అహ్మదాబాద్ నగరంలో కర్ఫ్యూ అమలు జరిగింది, పరిస్థితి తీవ్రత సడలలేదు.

ఆనంద్, ఖేడాలలో అల్లర్లు రేగే పరిస్థితిలో 144 వ సెక్షన్ విధించబడింది, ఆనంద్‌లో ప్రజలు పైలెట్ పన్ పాద దాడి జరిపారు.

మృతవీరుల స్మారక చిహ్నాల సమస్యపై అహ్మదాబాద్ మున్సిపల్ కౌన్సిల్ నుండి 7 గురు కార్పొరేటర్లు రాజీనామా చేశారు. నిరంతా అధికారమున్సిపల్ పక్షమైన నాగరిక పక్షానికి చెందినవారు.

స్మారక చిహ్నాలు కొలగింపబడిన ప్రదేశంలోనే తిరిగి వెలకొల్పే విషయాన్ని మహా గుజరాత్ జనతా పరిషత్ కార్యా సంఘంవారు ఆలోచిస్తున్నారు.

నిన్నటివరకూ యీ అల్లర్ల సందర్భంగా జరిగిన కాల్పుల్లో ముగ్గురు అహ్మదాబాద్‌లో ఒకరు నడియాడ్‌లో మరొకరు దభోయ్ లో చనిపోయారు.

అహ్మదాబాద్‌లో క్రమంగా ప్రశాంత పరిస్థితి ఏర్పడుతున్నందున నిన్న కొన్ని రూట్లలో బస్సులు నడిచాయి. కర్ఫ్యూ సడలించినప్పటికీ విద్యార్థులు, ఉద్యోగులు అంత ఎక్కువగా స్వాతంత్ర్యోత్సవాల్లో పాల్గొలేదు. పోలీసులు నగరమంతటా మూకలు ఉంచిన రోడ్డు అడ్డంకుల్ని తొలగించారు. పోలీసు గస్తీ, ఇతర బందోబస్తు ఏర్పాట్లు జాగ్రత్తగా సాగుతున్నాయి. .....

సిలోన్ భారతీయ సమస్య

బండారు నాయకే ఆశాభావం

కొలంబో, ఆగస్టు 16

సిలోన్ ప్రధాని సాల్మన్ బండారు నాయకే నిన్నరాత్రి సిలోన్ పార్లమెంటులో ఒక ప్రశ్నకు జవాబిస్తూ సిలోన్ భారతీయుల సమస్య చాలా సుహృద్భావపూర్వకంగా పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని వెల్లడించాడు. వెనుకటిప్రధాని సర్ జాన్ కొటేలా వాలా యీ సమస్యను చాలా జటిలం చేశారనీ ఆయన ఢిల్లీవెళ్ళి చేసుకు వచ్చిన ఒప్పందం ఆలోచించి చేసినది కాదనీ బండారునాయకే అన్నాడు.

అనవసరమని రాష్ట్ర పేకమిటికి మెమొరాండం

తెలంగాణా టెక్నికల్ ఉద్యోగుల వేతనాల్లో 33 1/3శాతము హెచ్చింపుకు అభ్యర్థన

హైద్రాబాదు, ఆగస్టు 16

తెలంగాణా ప్రాంతపు టెక్నికల్ ఉద్యోగుల ప్రాతిపదిక వేతనంలో 33 1/3 శాతం హెచ్చింపు చేయాలని ఈ ఉద్యోగులలో తదితర వర్గానికి చెందిన టేబర్లకు రు. 125 కనీస వేతనముండాలని హైదరాబాద్ ఇంజినీర్ల అసోసియేషన్ సూచించినది.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలనియమించిన పే కమిటి విడుదల చేసిన నివేదికసమాధానమిస్తూ ఒకేప్రాంతంలో ఒకేరకపుపనిచేసే కేంద్రరాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లో వ్యత్యాసం అవాంఛనీయమని వీరిస్కేళ్ళు ఒకటే ఉండాలని ఈ అసోసియేషన్ అభిప్రాయ పడినది. సవరింపబడు అసలు జీతంలో కరువుభత్యంలో కొంతభాగం కలుపబడాలని సూచించినది.

ఇంకా ఈ అసోసియేషన్ రిటైర్‌మెంట్ వయస్సు 55 ఏండ్లు ఉండాలని కనీస పనిసరు రిటైర్మెంట్‌కు 25 అయివాఉండాలని 50 శాతము పెన్షన్ ఉండాలని సర్వీసును బట్టి సంవత్సరానికి నెలకొప్పున వేతనాన్ని లెక్కకట్టివలెనని పేకమిటికిసూచించినది.

ఇక ప్రమోషన్ల విషయములో సీనియారిటీకి తగ్గిన ఇవ్వాలని అయితే సామర్థ్యాన్ని గూడా 25 శాతము పరిగణలోనికి తీసుకోవాలని ఉన్నది ఇంటి కిరాయా అలవెన్సును పెంచాలని వైద్యసౌకర్యాల హెచ్చింపులని ప్రభుత్వోద్యోగుల పిల్లలకు వారి ఆశ్రితులకు ఉచితవిద్యాసౌకర్యాల ఉండాలని కోరినది.

ఎస్. జి. ఓ. లకు వేతనాల హెచ్చింపువల్ల ఆయ్యే ఆదనపుఖర్చును పూడ్చుటకు వాణిజ్యపంటలపైపన్నును ఆస్థిపన్నును హెచ్చింపాలని ప్రభుత్వ శాఖల తగ్గించాలని పెద్ద ఉద్యోగులకు వేతనాలు వెయ్యికిమించి ఉండరాదని సలహా ఇచ్చినది.

ఆర్థిక మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ఆధ్యక్షతన ప్రభుత్వం ఏర్పరచిన పేకమిటి వచ్చే నెల ఆఖరులో ప్రభుత్వానికి తన నివేదికను అందివ్వగలదు.

సముద్రంలో విమానం కూలి 99మంది మృతి

లండన్, ఆగస్టు 16

డచ్ కె.ఎల్.ఎం. ట్రాన్స్ అట్లాంటికు సూపర్ కాన్స్టలేషన్ విమానం యీనెల 14 వ తేదీన ప్రమాదానికి గురయినందున అందులోగల 99మంది ప్రయాణీకులు మృతి చెందారు.

ఈవిమానం సముద్రంలో కూలిపోయింది. ఇలా సముద్రంలో కూలిన విమాన ప్రమాదంలో ఇంత ఘోర ప్రమాదం ఎన్నడూ జరిగిఉండలేదు. 1956 అక్టోబరులో ఇలాంటి ప్రమాదమే జరుగగా చనిపోయినవారు 59 మంది.

అసలు విమాన ప్రమాదాలలో అత్యధిక జననష్టం సంభవించినవిమాన ప్రమాదం 1953 లో టోకియోవద్ద జరిగింది అందు 129మంది అమెరికా సైనికులు చనిపోయారు.

ఈనెల 23,24,25 తేదీలలో జరుగు దక్షిణభారత హిందీ ప్రచార సభ ప్రవేశిక, విశారద పూర్వార్థ, ఉత్తరార్థమరియు రాష్ట్రభాషా ప్రవీణ పరీక్షలు లేగండజారులోని బన్సీలాల్ బాలికా పాఠశాలలోజరుగును ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలు యథాప్రకారం నారాయణగూడాలోని ఆంధ్ర గరల్స్ హైస్కూలులోనే జరుగును.

అహ్మదాబాద్‌లో 24 గంటల కర్ఫ్యూ

అహ్మదాబాద్, ఆగస్టు 16

రేపు ఉదయం 5 గంటలనుండి ఆగస్టు 18 ఉదయం 5 గంటల వరకు అహ్మదాబాద్‌లోనికాంగ్రెస్ భవనానికిచుట్టు ఒకమైలు పరిధిలో కర్ఫ్యూవిధించబడినది. మహాగుజరాత్ జనతా పరిషత్ అధ్యక్షుడు ఇందూలాల్ యాజ్నిక్ ఏడుగురు వాలంటీర్లతో రేపు కాంగ్రెస్ భవనం ముందు సత్యాగ్రహాన్ని జరుపనిర్ణయించుకొనడం దృష్ట్యా ఈకర్ఫ్యూ అమలుజరుపబడుచున్నది.

జంట నగరాలలో సభలు- సమావేశాలు

పోలీస్ కమిషనర్ ఉత్తర్వు

హైదరాబాద్, ఆగస్టు 16

తమ అనుమతిని మొదలు తీసుకొనకుండా హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో ఊరేగింపులను సభలను జరుపరాదని నగర పోలీస్ కమిషనర్ నేడొక ఉత్తర్వు జారీ చేశారు.

ఈనెల 17 నుండి మాహారు 20 వేలకార్మికుల సమ్మె ప్రారంభం కానున్నందువల్ల జాగ్రత్తార్థంగా ఈ ఉత్తర్వు జారీచేయబడినది. హనుమంతరావు కమిటీ రిపోర్టును పూర్తిగా అమలు జరుపాలని సోషలిస్టులు కమ్యూనిస్టుల ప్రాబల్యంగల యూనియన్లు ఈసమ్మెకు దిగుతున్నాయి.

కనీసవేతనపు చట్టం వర్తింపు

మరికొన్నివర్గాల కార్మికులకై రాష్ట్ర సలహా బోర్డు సిఫారసు

హైదరాబాదు, ఆగస్టు 16

కనీస వేతనపు చట్టం క్రిందికి మరికొన్ని వర్గాల కార్మికులు తేబడాలని కనీస వేతన సలహా బోర్డు నేటి తొలి సమావేశంలో ప్రభుత్వానికి సిఫారసు చేసినది.

ఈబోర్డు కనీస వేతన చట్టం క్రిందికి తేవాలని కోరుతున్న కార్మికులు కాటన్ గిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలు మరియు సినిమా థియేటర్ల పెంకుల ఇటుకల పరిశ్రమ కర్రఫర్నీచర్ల పరిశ్రమలకు చెందినవారు. రాష్ట్ర లేబర్ కమిషనర్ ప్రభాకర రావు వాయుదు అధ్యక్షత వహించిన ఈబోర్డు సమావేశానికి ప్రేక్షకుయానియన్లు మరియు పరిశ్రమల యజమానుల ప్రతినిధులు హాజరయినారు. కమిషనర్ ఈసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వము కేంద్రానికి కనీసవేతన చట్టం క్రిందికి ప్రింటింగ్ ప్రెస్‌లు, ఇంజినీరింగు వర్క్‌షాపులు హోటళ్లు రెస్టారెంట్ల సినిమాహాళ్ల తీసుకొనవలసిన సిఫారసు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలలో కనీస వేతన చట్టపు నిబంధనల అమలుకు గ్రామ పంచాయత్ లేక మున్సిపాలిటీ సర్వీసును గూడా తీసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వము ఉద్దేశిస్తున్నది ప్రస్తుతం 14 గ్రామాలలో మాత్రమే వ్యవసాయ కార్మికులకై అమలు జరుపబడుచున్న ఈచట్టం పూర్తి రాష్ట్రానికి వర్తింపచేయ రెవెన్యూ బోర్డు సలహాను ఈ సలహా బోర్డు ఆమోదించినది.

భారతదేశంలో పరిశ్రమల పురోగతి

న్యూఢిల్లీ, ఆగస్టు 16

ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైన సంవత్సరం అనగా 1951 వ సంవత్సరం ప్రాతిపదికగా తీసుకుంటే, పారిశ్రామికోత్పత్తి సూచిక 1958 లో 105.6 గా ఉన్నట్లు, ఆ తర్వాత అభివృద్ధిక్రమంగా పెరిగి 1957 లో 187.1 అయినట్లు లెక్కతేలుతుంది. 1958 వ సంవత్సరం మొదటి 8 నెలల్లో సూచిక 141.7 గా ఉంది.

అనేక పరిశ్రమల ఉత్పత్తి సూచికలను ఆధారంగా తీసుకొని పారిశ్రామికోత్పత్తి సూచికను గుర్తించడం అవుతుంది. ఈ సూచికను గుర్తించడంలో సరి ప్రత్యేకవారి పరిశ్రమ ఉత్పత్తి సూచికలకు అధిక ప్రాధాన్యత, యంత్ర సామగ్రుల పరిశ్రమ ఉత్పత్తి సూచికకు తక్కువ ప్రాధాన్యం ఉంటుంది.

యంత్ర సామగ్రులు, ఇంజనీరింగు సామగ్రులు, విద్యుత్పరికరాలు, రసాయనాలు, ఔషధాలు, కుంభకార పరిశ్రమ, సిమెంటువంటి కొత్తగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలకంటే రాలా కాలం క్రిందట స్థాపించబడిన పరిశ్రమలకే సూచికను నిర్ణయించడంలో అధిక ప్రాధాన్యం ఉంటుంది.

వస్త్ర పరిశ్రమను మినహాయించి పారిశ్రామికోత్పత్తి సూచికను లెక్కకట్టడం ఎక్కువ సమంజసం. 1951 వ సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకొని పారిశ్రామిక కోత్పత్తి సూచిక విధంగా లెక్కకట్టినట్లయితే, 1955 లో సూచిక 180 గాను, 1956 లో 144 గాను, 1957 లో 156 గాను ఉన్నట్లు లెక్కతేలుతుంది.

గడచిన రెండు మూడేళ్ళలో మన దేశంలో ఫ్యూయల్ టైట్లు, యంత్ర సామగ్రులు, ఫర్టిలైజర్లు, కాగితాలు, పెనిసిలిను, డి. డి. టి., ఆంటిబయాటిక్స్ ఫార్మాస్యూటికల్స్, పాలిస్టర్స్, మూసాపాడి, రకరకాల ఔషధాలు, రసాయనాలు అక్కడక్కడ కంగులు ఇత్యాది వస్తువులను ఉత్పత్తిచేసే కొత్త పరిశ్రమలనేకం స్థాపించబడ్డాయి.

ఉస్మానియా విశ్వ విద్యాలయపు తెలుగు సాహిత్యసమితి ఎన్నికలు

ఈనెల 18 వ తేదీన జరుపబడి ఈ పేరా కలిగిన అభ్యర్థులు ఎన్నుకొనబడిరి: అధ్యక్షుడు యన్. యాదగిరిరెడ్డి (ఎం.ఏ-ఫైనల్), ఉపాధ్యక్షుడు జగన్మోహనరావు (బి. కాం. ఫైనల్), కార్యదర్శి వి. వీరయ్య (బి.ఏ- సెకండ్ ఇయర్).

అక్టోబర్‌లో హైద్రాబాదులో ఎ. ఐ. సి. సి. సమావేశం

ఎ. పి. సి. సి. అధ్యక్షుని ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, ఆగస్టు 16

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పిడతల రంగారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ ఆహ్వానంపై నిన్న సాయంత్రం ఢిల్లీ వెళ్ళారు. హైదరాబాద్‌లో అక్టోబర్‌లో జరుగనున్న ఎ ఐ సి. సి. సమావేశాన్ని గూర్చి వీరు ఢిల్లీలోని కాంగ్రెస్ నాయకులతో సంప్రదించగలరు.

ఢిల్లీకి వెళ్లేముందు శ్రీ రంగారెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇక్కడ జరిగే ఎ. ఐ. సి. సి. సెషన్‌ను రెండు రోజులు ప్రజలు వీక్షింపవచ్చునని తుదిరోజు మాత్రం ఎ. ఐ. సి. సి సమావేశంలో ఇతరులకు ప్రవేశం ఇవ్వబడదని తెలిపారు. హైదరాబాదులో అక్టోబర్ 24, 25, 26 తేదీలలో అఖిలభారత కాంగ్రెస్ కమిటి సమావేశమవుతుంది. ఎ.పి.సి.సి. అధ్యక్షులు ఢిల్లీ నాయకులకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల గూడా నివేదించగలరు. ఈనెల 19, 20, 21 తేదీలలో జరిగే ఎ.పి.సి.సి అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో పాల్గొన్న తర్వాత శ్రీ రంగారెడ్డి హైదరాబాదుకు 23 వ తేదీన రాగలరు.

పాల్ రాబ్సన్ మాస్కోరాక

మాస్కో, ఆగస్టు 16

ప్రముఖ నీగ్రో గాయకుడు పాల్ రాబ్సన్ తన భార్యతోపాటు రష్యా పర్యటనకై నిన్న మాస్కో వచ్చాడు. ఆయన మాస్కోలోను ఇతర నగరాల్లోను పాటకచేరీలు చేస్తాడు. 1949లో ఒకసారి రాబ్సన్ మాస్కో వచ్చి ఉన్నాడు. ....—

రిజాపాలాల సమ్మె

విజయవాడ, ఆగస్టు 16

రిజాల యజమానులు రాలా అధికంగా కిరాయలు కోరుతున్నందుకు నిరసనగా నిన్న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విజయవాడలో జరిగిన రిజాలాలు సమ్మె చేశారు.——

హైదరాబాద్, ఆగస్టు 16

రాజాబహద్దర్ వెంకట్రామారెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ మల్లికార్జునరావు 14వ తేదీ ఉదయం మృతిచెందారు. ఆయన వయస్సు 65. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు.

ఫిలిం పరిశ్రమాభివృద్ధికి ఇతోధిక కృషి

సహకారానికి తమగౌరవార్థం జరిగిన విందులో బి. ఎన్. రెడ్డి అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 16

ప్రఖ్యాత ఫిలిం డైరెక్టర్ శ్రీ బి.ఎన్. రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు నామినేట్ చేయబడిన సందర్భంగా మెసర్స్ విజయా డిస్ట్రిబ్యూటర్స్ నిజాంరాష్ట్రం నిజాం క్లబ్‌లో నేటి సాయంత్రం విందు చేశారు.

రాష్ట్ర విద్యామంత్రి ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు ఈ సందర్భముగా శ్రీ రెడ్డిగారిని అభినందిస్తూ వీరు ఫిలిం పరిశ్రమాభివృద్ధికి చేసిన విశేష కృషిద్వారా ఎల్లరికీ పరిచితులని గవర్నర్ వీరిని ఎగువ సభకు నామినేట్ చేయడంద్వారా ఫిల్మ్‌పరిశ్రమకు ప్రాతినిధ్యం లభించినదని ఇది వీరికి ఆ పరిశ్రమకు గౌరవ కారణమని ఈ రంగంలో రెడ్డిగారు ఇంకా విశేష కృషిచేయాలని కాంక్షించారు. శ్రీ బి. ఎన్. రెడ్డి చలన చిత్ర రంగములో చేసిన కృషికి లభించిన విజయం తమ ఒక్కరిదే కాదని పెక్కు కళాకారులు టెక్నీషియన్‌లు తదితరుల సమష్టి కృషి దీనికి కారణమని అన్నారు. తమ కృషికి మంత్రులు తదితరులు పూర్తి సహాయ సహకారాలిచ్చి ప్రోత్సహించవలసినదిగా కోరారు.

ఈ విందుకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రెవెన్యూ మంత్రి తదితరులు ఫిలిం పరిశ్రమకు చెందిన వారు హాజరయినారు. అతిథులకు విజయా డిస్ట్రిబ్యూటర్స్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ పార్థసారథి ఇతర భాగస్వాములు పసేల్ డి. ఆర్. రాజ్, వి. మల్లీశ్వరరావు గారలు స్వాగతం ఇచ్చారు. చిత్తరంజన్ సుగుణ సంగీత వేణుమాధవ్ మధ్య ఆర్కెస్ట్రాతో కార్యక్రమం ముగిసినది. (స్వ వి)

జంట నగరాల కార్పొరేషన్ల లీనీకరణ అవశ్యకత

నెహ్రూనగర్ కాలనీకి శంకుస్థాపన కావిస్తూ రాష్ట్రార్థిక మంత్రి వివరణ

సికింద్రాబాద్, ఆగస్టు 16

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకులిపి ఒకే మున్సిపల్ కార్పొరేషన్ ఉండాలన్న అభిప్రాయాన్ని రాష్ట్రార్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడువెల్లడించారు. మారెడ్‌పల్లివద్ద నెహ్రూనగర్ హౌసింగ్ కాలనీకి శంకుస్థాపన కావిస్తూ ఆయన సికింద్రాబాద్ కార్పొరేషన్ వారు సంకల్పించిన యీ కాలనీ నిర్మాణానికి స్వాతంత్ర్య దినంనాడుశంకుస్థాపన జరుగడం శుభోదర్కమని అన్నారు. తమ కృషికి మంత్రులు తదితరులు పూర్తి సహాయ సహకారాలిచ్చి ప్రోత్సహించవలసినదిగా కోరారు.

ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో కార్పొరేషన్ బాధ్యతలు మిక్కుటంగా ఉన్నాయనీ ఉన్న 28 లక్షల ఆదాయంతోనే ఊరుకొని ప్రభుత్వ సహాయానికై దురుమాడడం సమంజసంకాదనీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

సంయుక్త కృషివల్ల అధిక ఫలితాలు లభిస్తాయంటూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆంధ్ర-తెలంగాణాల లీనీకరణ జరుగకపోతే ఆయా ప్రాంతాల్లో యీ నాడు పాతించబడిన పరిస్థితి ఉండేదికాదని ఆయన అన్నారు. అలాగే ఉభయ కార్పొరేషన్లు లీనీకరింపబడితే ఎక్కువ కృషికి అవకాశం ఉందని ఆయన చెప్పారు.

సికింద్రాబాద్ మేయర్ శ్రీ ఎ. నారాయణస్వామి స్వాగతోపన్యాసమిస్తూ యీ కాలనీని నిర్మించడానికి రు. 965590 లు అంచనా వేయబడిందనీ కాలనీలో 123 రెండు గదుల ఇండ్లు నిర్మింపబడుతాయనీ తెలిపారు.

యూనివర్సిటీ బిల్లుల పరిశీలన: జాయింట్ సెలక్టుకమిటీ

ప్రతిపాదనకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

హైదరాబాదు, ఆగస్టు 16

ఆంధ్ర, వేంకటేశ్వర ఉస్మానియా విశ్వవిద్యాలయాల ఒకేరకపు వర్సిటీలుగా రూపొందించేందుకు ఉద్దేశింపబడినట్టి బిల్లులు లెజిస్లేటివ్ కౌన్సిల్లో తీవ్ర విమర్శకు గురయినవి. ఇవి విద్యాసంస్థల స్వాతంత్ర్యాన్ని హరించివేస్తూ వాటిలో ప్రజాస్వామ్యాన్ని పెంచుతున్నామని పాలకులు సమర్థించారు.

గవర్నర్‌చే వైస్ ఛాన్సలర్ల సెలక్షన్ సెనెటుకు విశ్వవిద్యాలయాలకు విరాళాలు ఇచ్చేవారిని నామినేట్ చేయడం మున్నగు అంశాలు గూడా విమర్శింపబడినవి. సభ్యులు సెనెటులో ఉపాధ్యాయులకు విద్యాసంస్థలకు ఎక్కువ ప్రాతినిధ్యాన్ని ఇవ్వాలని కోరారు.

విద్యామంత్రి ఎస్. బి. పి. పట్టాభిరామారావు ఈ విమర్శలకుసమాధానమిస్తూ వైస్ ఛాన్సలర్ల సెలక్షన్‌ను సమర్థించారు. ఈ పద్ధతి రాధాకృష్ణన్ కమిషన్ మరియు యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిషన్ సిఫారసులకు అనుగుణంగానే ఉన్నదని వైస్ ఛాన్సలర్ల ఎన్నిక విధానమే లోపభూయిష్టమైనదని విద్యామంత్రి జనార్దన్ విశ్వవిద్యాలయ వ్యవహారాన్ని ప్రస్తావించారు.

మంత్రి సమాధానంతర్వాత ఈబిల్లుల పరిశీలనకు 12గురుసభ్యులతో జాయింట్ సెలక్టు కమిటిని ఏర్పరచుటకు శాసన సభ అభిప్రాయంతో ఏకీభవించినది. ఈ సెలక్టుకమిటిలో శాసన సభనుండి 24గురుసభ్యులు, కౌన్సిల్‌నుండి ఎనిమిది మంది ఉండగలరు.

కౌన్సిల్ తీర్మాన ఈ నెల 19 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం కాగలదు.

నాడియాజిల్లా వెంట పాక్ సైన్య కేంద్రీకరణ

కొన్నిగ్రామాలనుండి పశువుల అపహరణ

కలకత్తా, ఆగస్టు 16

కరింపూర్ పోలీస్ స్టేషన్ క్రింద గల మానికియా మజుదార్ పారా గ్రామాలపై పాకిస్తాన్ దుండగులు దాడి చేసి ముప్పది పశువుల తోలుకొని వెళ్లినారని తెలుస్తున్నది.

నాడియా జిల్లా సరిహద్దువెంట పాకిస్తాన్ సైన్యం కేంద్రీకరింపబడి ఉన్నదట గూర్చు పాకిస్తాన్‌లోని జస్టోరిజిల్లా మలిక్ నారిలోని బాలికా బాలకుల ఉన్నత పాఠశాల భవనాలు సైనికుల విడిదికై ఖాళీ చేయించబడినవని ప్రాగ్‌సిలాలోని ఒక హిందువు ఇల్లుగూడా సైనికుల ఉంచడానికే ఖాళీ చేయించబడినదని వార్తలు అందుతున్నాయి సరిహద్దులో ఉంచబడిన పాక్ సైనికులలో ఎక్కువ పఠానులు, బెలూచిలు ఉన్నారు. వీరికి అన్సార్ దళాలు తోడ్పడుచున్నవి.

REAL DRY-CLEANING — PETROL
YOU ARE
Welcome to inspect
OUR WORKSHOP at KINGSWAY
fashions
ELECTRIC DRY-CLEANERS
KINGSWAY, PARKLANE, RESIDENCY
SECUNDERABAD, NAYAPUL, KACHIGUDA

ఇసామియా బజార్ రామ్‌దాస్ సేవకదాస్ మఠంలో శ్రీ రామదాసు జయంతి పరాంకుశాచార్యుల గారి చే ఆగస్టు 14 వ తేదీనుండి త్రైమాసికపు భారతము పారాయణ ఉత్సవము సుమారు 15 రోజుల కాలక్షేపము జరుపబడును. ప్రతి రోజూ రాత్రి 9 గంటలకు ప్రారంభమగును.

సైప్రస్ సమస్య పరిష్కారం

లండన్, ఆగస్టు 16

సైప్రస్ పరిపాలనా యంత్రాంగంలో బ్రిటన్, గ్రీసు, టర్కీలను సమ్మేళన చేయడానికి ఉద్దేశించిన బ్రిటిష్ పథకాన్ని ఆర్చిబిషప్ మకారియస్ నిరాకరించాడు. అంతర్జాతీయ స్థాయిలో ఏ పథకం ఒప్పుకోబడినా దాన్ని సైప్రస్ ప్రజలంగీకరించరు. ఏదైన గాని బ్రిటన్ సైప్రస్ ప్రజలతో ఆలోచించి నిర్ణయించాల్సిందే అని మకారియస్ అన్నాడు. సైప్రస్ గవర్నర్‌తో గత వారం జాను చర్చలు జరిపినప్పుడు యీ అంశాన్ని తెలియజేశామని మకారియస్ చెప్పాడు.

ఒకే శాసన సభతో ప్రజాస్వామ్య స్వయం ప్రభుత్వం నిర్మాణమొక్కటే సైప్రస్ సమస్య పరిష్కార మార్గమని మకారియస్ అన్నాడు.

కుమార్ వడ్రంగి

తన లాభానికి రహస్యమేమిటో కుమార్‌ను అడిగితే. "కార్బొరండమ్ యూనివర్సల్ ఫ్లింట్ గడుసుకాగితంతో సాధ్యపడే మంచి పనితనము" అంటాడు.

విశిష్టమైన తుది మెరుగులు రావడానికి, తక్కువ ధరలో ఎక్కువగా అమ్ముడు పోవడానికి కార్బొరండమ్ యూనివర్సల్ వారి పూతపెట్టిన సానరాళ్లు సహకరిస్తా[illegible] వాళ్లలాగే కుమార్‌కూ తెలుసు.

కార్బొరండమ్ యూనివర్సల్

గడిక కాగితములు

ఫ్లింటు (ఇనుక), గార్నెట్, ఎమరీ, ఎలాక్సైటు, సిలికాన్ కార్బైడ్, రోల్సు, బెల్టులు, డిస్కులు, రీము స్టాకులు — కాగితాలలో, గుడ్డలో, లెండూ చేరిన బాటలో వస్తాయి.

Ajax

ఈ గుడ్డలే గడిక కాగితముల విశిష్టతను తెలియజేస్తాయి

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: "స్వస్తిక్ హౌస్", 108, ఆర్మీనియన్ స్ట్రీట్, టెలిఫోను: 2941 (4 లైనులు) కార్యాలయ తిరువత్తియూరు, మద్రాసు.

CUZ-34 TG

డిస్ట్రిబ్యూటర్లు :- మద్రాస్, పాండిచేరి, ఆంధ్రప్రదేశ్, కేరళ మరియు మైసూరు రాష్ట్రములకు:

మెసర్స్: ఆర్. సుబ్బరామన్ & కంపెని. (ప్రయివేట్) లిమిటెడ్ 11/12, సెకండ్ లైన్ బీచ్ మద్రాస్-1.

141, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్-(ద)

ఆకర్షణీయమైన కమిషన్

పద్ధతిమీద 1959 సం॥ మా అందమైన బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు స్వీకరించుటకు ఏజెంట్లు కావలెను.

వివరములకు వ్రాయండి.

Hindusthan Art Engraving Co; P. Ltd.
P. O. Box No. 10832
Calcutta- 9.

విళంబి సం॥ నిజశ్రావణ శుద్ధ తదియ
రా 12-21 పూ ఘ ఉ 7-20
ఉ॥ గ ఉ ఘ రా 5-9
వ. వ 1-53 మొ: 3-20 వరకు
మ ఘ రా రా
(శాలివాహన శకము: 26-5-1880)
1958 ఆగస్టు 17 ఆదివారము.

విళంబి సం॥ అధికశ్రావణ శుద్ధ చవితి
రా 9-27 హస్త రా 3-5
వ. వ 12-51 మొ: 2-19 వరకు
(శాలివాహన శకము: 27-5-1880)
1958 ఆగస్టు 18 సోమవారము.

రెండు బిందువుల సఖ్యం

"వర్తులములో మొదటి బిందువు చివరి బిందువునకు చాల సమీపముగ నుండును. అట్లే పరమాణు - అస్త్రములు అంతిమ బిందువు. గ్రామదాన, ప్రేమదానములు ప్రథమబిందువు. చేయుచాచినంత నేతీ రెండు బిందువులకు సఖ్యం కుదురగలదు."

— వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఆగస్టు 17

ఆదివారము

మన స్వాతంత్ర్యోత్సవ ప్రత్యేకతలు

ఈ సారి స్వాతంత్ర్యోత్సవ సందర్భమున భారత ప్రభుత్వము కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించినది. వీనిలో మూడు ప్రత్యేకతలు పేర్కొనదగియున్నవి. స్వాతంత్ర్యోత్సవ సందర్భమున యీ సారి భారత జాతీయ గ్రంథ వివరణ పట్టిక యొకటి ప్రకటితమైనది. ఇటువంటి గ్రంథము ఇప్పటి వరకు ఇంగ్లీషు భాషలో తప్ప ప్రపంచములోని మరియే ఇతర భాషలలోను ప్రకటితము కాలేదని తెలియుచున్నది. ఇకముందు యీ జాతీయ గ్రంథ వివరణ పట్టిక ప్రతి మూడునెలల కొకసారి ప్రకటితము కాగలదనియు, క్రమక్రమముగా యిది ప్రతిమాసము ప్రచురణ కాగలదనియు తెలియుచున్నది. భారత ప్రభుత్వమును మరియు సాంస్కృతిక వ్యవహారాల మంత్రాంగ శాఖను ఇందుకొరకు అభినందించవలసి యున్నది. శ్రీ హుమాయుఁ కబీరు వంటి ఉత్తమ సంస్కారి, విద్వాంసుడు యీ శాఖకుఆధిపత్యము వహించి, నిర్వహించుచున్న కార్యక్రమాలు ప్రశంసనీయముగా నున్నవి.

ఈ సారి స్వాతంత్ర్యోత్సవాల రెండవప్రత్యేకత అరబ్బీసంస్కృత భాషల విద్వాంసులకు యిచ్చిన పారితోషికములు. ఈ పారితోషికములు అరబ్బీ, ఫారసీ సంస్కృత భాషలలో పాండిత్యమును మరియు పరిశోధనను ప్రోత్సహించుటకు ఉద్దేశింపబడినవి. యావజ్జీవితము ప్రతి సంవత్సరానికి పదునైదువందల రూప్యములు, రాష్ట్రపతి సనదు మరియు శాలువతో గూడిన యీ పారితోషికములు యీసారి అయిదుగురు విద్వాంసులకు యీయబడినవి. ఈ అయిదుగురు తమతమ భాషలోను మరియు అభిమాన విజ్ఞాన శాఖయందును నిష్ణాతులైన పండితాగ్రేసరులు; వయోవృద్ధులు మరియు జ్ఞానవృద్ధులు. ఈఅయిదుగురిలో ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవీశ్వరులైన కవిసార్వభౌమ శ్రీ శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రుల వారికి స్థానము లభించుట అత్యంత సముచితముగా నున్నది. కృష్ణమూర్తి శాస్త్రుల వారు సకలాంధ్రమునకు సుపరిచితులు. మహాభారత, భాగవత, రామాయణాలతోపాటు భగవద్గీతను ఆంధ్రీకరించి, రెండు నూర్లకు పైగా పుస్తకాలను వ్రాసిన పండితోత్తములు శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారు. శాస్త్రిగారు విజ్ఞానము చేతను, గ్రంథ రచనముచేతను, వయసుచేతను, ఆంధ్ర దేశములోని కవులకు, పండితులకు గురు పీఠమని చెప్పుటలో యెటువంటి అతిశయోక్తిలేదు. శ్రీ శాస్త్రుల వారికి మా హృదయ పూర్వకమైన అభినందనలు తెలుపుకొనుచున్నాము. ఆంధ్రప్రదేశ్ నుండి యీ గౌరవము శ్రీ శాస్త్రుల వారికి లభించుట సర్వవిధాల సమంజసముగా నున్నది.

ఈస్వాతంత్ర్యోత్సవాలమూడవ ప్రత్యేకత భౌతిక విజ్ఞాన శాస్త్రవేత్తలను ఇద్దరిని జాతీయాచార్యులుగా యెన్నుకొనుట. కాని మొదటిరెండు ప్రత్యేకతలవలె, ఇది యీసంవత్సరము ప్రప్రథమముగా చేయబడినపని కాదు. ఇంతకుముందు భారత భౌతిక విజ్ఞానవేత్తలలో అగ్రగణ్యులు, సకల ప్రపంచవిజ్ఞాన వేత్తలలో ప్రముఖులునైన శ్రీ చంద్రశేఖర వేంకటరామఁగారిని జాతీయ ఆచార్యులుగా యెన్నుకొనుట జరిగినది. ఈ గౌరవము మొట్టమొదటి సారి పొందుటకు శ్రీ సి. వి. రామఁగారికన్న యోగ్యులు మరొకరులేరని నిస్సందేహముగా చెప్పవచ్చును. ప్రతినెలకు రెండు వేల అయిదువందల రూప్యములను యిచ్చి, విజ్ఞాన పరిశోధన నిరాటంకముగా కొనసాగించుకొనుటకు యీ పారితోషికము ఉద్దేశింపబడినది. ఈ సంవత్సరము యీ ఆచార్య పదవులకు మరియిద్దరిని యెన్నుకొనుట జరిగినది. ఈ సంవత్సరము యీపారితోషికము పొందిన ఆచార్య సత్యేంద్రనాథ్ బోస్ మరియు డాక్టర్ కృష్ణఁగార్లు వైజ్ఞానిక రంగములో సన్నుతి గాంచిన విద్వాంసులు. ఈ విధముగా సాహిత్యమును భౌతిక, విజ్ఞానమును, ప్రాచ్యభాషలను, దేశభాషలను ప్రోత్సహించుటకు వివిధ కార్యక్రమాలను రూపొందించి, భారతప్రభుత్వము జేయుచున్న కృషిని భారతీయులందరును అభినందించదగియున్నది. స్వాతంత్ర్యోత్సవాల నిర్వహణకు ఇటువంటి కార్యక్రమాలు మిక్కిలి సముచితమైనవి.

వి.వి.యస్. కళాశాల విద్యార్థి సంఘం

హైద్రాబాద్, ఆగస్టు 15

వి.వి.యస్. కళాశాల విద్యార్థుల సంఘమునకు ఈ క్రిందివారు ఎన్నుకోబడిరి:

అధ్యక్షులు : యస్. రాజమౌళి, ఉపాధ్యక్షులు : కె. రాజశర్మ, కార్యదర్శి : యస్. కృష్ణశర్మ, స॥ కార్యదర్శి : మంగళగిరి లక్ష్మణాచార్యులు, సభ్యులు : భా. కాశీనాథశర్మ, వే. యాదగిరిస్వామి, యస్. రామనాథశర్మ, యమ్.యస్. నరసింహఅయ్యంగార్, యస్. యల్. నరసింహాచార్యులు, యస్. రాఘవాచార్యులు.

జాతిపునర్నిర్మాణానికి విభేదరహితంగా కృషిచేయాలి

ముఖ్యమంత్రి ఉద్బోధ

జంటనగరాలలో ఆగస్టు 15 వేడుకలు

హైద్రాబాద్, ఆగస్టు 15

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రజలంతా పాల్గొనడానికి అనువయిన కార్యక్రమాలు సంతరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంప్రదాయకమైన విందులు విలాసాలనుండి దూరమై కొత్త రీతిని జరిపిన వేడుకలలో జంటనగరాలప్రజలు నేడుపాల్గొని స్వాతంత్ర్య చరిత్రను స్మరించి వీరులకు జోహార్లర్పించారు.

ఉదయమే ప్రభాతభేరీలు సాగాయి, ఆయా కార్యాలయ అధిపతులు ప్రభుత్వ కార్యాలయాలపై పతాకాలెగురవేశారు. ప్రజలు దాదాపు 50 వేలమంది ఫతేమయిదాన్‌లో కూడారు. అక్కడ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పతాకోత్సవం జరిపారు.

ప్రధాన స్థలాలు, చౌరస్తాలు, ఇతర కీలక కేంద్రాలూ అన్ని మంగళసూచకంగా అలంకరింపబడినాయి. వీధులు అన్నీ త్రివర్ణపతాకాంకితాలయ్యాయి ప్రతిఇంటిపైన జాతీయపతాకం రెపరెపలాడింది.

ప్రతి బస్తీలోను ప్రముఖులు పతాకోత్సవాలు జరిపి స్వాతంత్ర్య దిన ప్రాముఖ్యాన్ని పేర్కొన్నారు. బడిపిల్లలకు మిఠాయిలు పంచబడ్డాయి.

నెక్లిలేరియటు, పబ్లిక్ గార్డెన్స్, ఫతేమైదాన్ క్లాకుటవర్, చార్మినార్ సుల్తాన్ బజార్ క్లాకుటవర్, మోఅజ్జం జాహి మార్కెటు, కోఠీ వాటర్ కూలర్, మున్నగునవన్నీ విద్యుద్దీపాలంకరణంతో శోభాయమానంగా వెలుగొందాయి. చార్మినార్, ఫతేమైదాన్, కర్బలామైదాన్, తిరుమలగిరి బస్‌స్టాండు, పెరేడ్ గ్రౌండ్సు, గోపామహాల్ స్టేడియంలలో ఆనందసూచకంగా బాణసంచా కాల్చబడింది వేలాది ప్రజలు యీ దినోత్సవాలను తిలకించారు.

ముఖ్యమంత్రి ఉద్బోధ

ఫతేమైదాన్‌లో ఈఉదయం స్వాతంత్ర్యోత్సవమహాసభలో పాల్గొని పతాకాన్ని ఎగుం వేసిన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జాతి పునర్నిర్మాణానికి ప్రజలెల్లరు యథాశక్తి తోడ్పడాలనీ దేశాభ్యున్నతికై నిరంతర శ్రమచేయాలనీ నిరక్షరాస్యతా దారిద్ర్యాన్ని నిర్మూలించాలనీ ఉద్బోధించారు. దేశానికి అంతర్జాతీయ ఖ్యాతితెస్తూ ప్రపంచ రాజ్యాలలో వన్నెకెక్కిన దేశంగా గత పదేళ్లుగా భారతదేశాన్ని ముందంజ వేయించిన ప్రధాని నెహ్రూ మనకు గర్వదాయక వ్యక్తి అని ఆయన అన్నారు. ప్రజలు దేశభక్తితో మహాత్ముని బోధనలను అమలుపరుస్తూ కృషి చేయాలనీ ప్రధాని నెహ్రూ ఒక దేశాన్ని ప్రగతి పథంలో కొనిపోగల సారథి అనీ శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

హోం మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పతాకార మంత్రి నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్ కూడా ప్రసంగించారు. శ్రీ రంగారెడ్డి స్వాతంత్ర్య పోరాట చరిత్రను ముందున్న గడ్డు సమస్యల్ని ప్రస్తావించారు. ఇన్నాళ్ళుస్వాతంత్ర్యం పొందిన భారతదేశం సాధించిన అభ్యుదయాన్ని 30 సంవత్సరాల్లో రప్పాసాధించిన అభివృద్ధితో పోల్చవచ్చునని ఆయన అన్నారు. నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్ తెలంగాణ ఆంధ్ర విభేదాలు నశించాలనీ అందుకై పరిస్థితుల అవగాహనకు తెలంగాణ ఎం. ఎల్. ఏ. లు ఆంధ్రలోను ఆంధ్ర ఎం. ఎల్. ఏ. లు తెలంగాణలోను పర్యటించాలనీ సూచించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఫతేమైదాన్‌కు రాగానే ఐ. జి. పి. శ్రీ ఎ. కె. కె. నంబియార్ స్వాగతమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీస్ దళం గౌరవ వందనం సమర్పించింది. జాతీయ గీతాలాపనతో ఉత్సవం ముగిసింది.

హైద్రాబాద్ మేయర్ శ్రీ కె.కె. మురిరాజ్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవనంమీద పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ జవాన్లు ఆయనకు గౌరవవందనం సమర్పించారు. గవర్నర్ ముఖ్యమంత్రుల సందేశాలు చదువబడ్డాయి. తెలుగు, ఉర్దూ భాషల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన జాతీయ గీతాలు ఆలపింపబడ్డాయి. కాంగ్రెసు మున్సిపల్ పార్టీ నాయకుడు రోషనలీఖాన్, ప్రతిపక్ష నాయకుడు శ్రీ మనోహర సరాఫ్ సత్కారాలు పంగించారు.

నగరంలోని 8 శిశుసంక్షేమ కేంద్రాలు, 8 కార్మిక సంక్షేమ కేంద్రాలు, 9 సాంఘిక విద్యాకేంద్రాలలో ఆయా వార్డు కార్పొరేటర్లు స్వాతంత్ర్యోత్సవాల్లో పాల్గొని పిల్లలకు మిఠాయిలు పంచారు.

మల్లిఖార్ సంఘ కార్మికులంతా పబ్లిక్ గార్డెన్స్‌లో సమావేశమై స్వాతంత్ర్యోత్సవం జరిపారు. పబ్లిక్ గార్డెన్సు సూపరింటెండెంట్ రు. 288 లను చనిపోయినఒక కార్మికురాలికుమారుని సహాయం నిమిత్తం పరస్పర సహాయతా నిధినుండి తీసి ఇచ్చారు.

నవజీవన బాలికా విద్యాలయం, మహిళా నవజీవన మండలులలో శ్రీమతి శకుంతలా రాణి గుప్తా పతాకాన్ని ఎగురవేశారు. వినోద కార్యక్రమాలు జరిగాయి.

గాంధీభవన్‌లో

రాష్ట్రకాంగ్రెసు కార్యాలయం (గాంధీభవన్)లో పి.సి.సి అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, ఆలిండియా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, మంత్రులు' జంటనగరాల మేయర్లు, ఎం ఎల్ ఏలు, ఎం.ఏలు హాజరయ్యారు. దేశసేవకులు, దేశసేవికలు పతాక గేయాన్ని పాడుతుండగా శ్రీ రంగారెడ్డి పతాకవందనం జరిపారు.

శ్రీ రంగారెడ్డి ప్రసంగిస్తూ స్వాతంత్ర్యోద్యమ చరిత్రను నాటినాయకుల త్యాగస్ఫూర్తిని పడిన కష్టాలను వివరించారు ఒక పదిసంవత్సరాల క్రితం దేశంలో ఆహార వస్త్రనివాసాలకు కొరత ఉండేది. ఈనాడు క్రమంగా ఆ సమస్యలు తీరి నవభారతం ఆవిర్భవిస్తున్నది. సామ్యవాద సహకార రామరాజ్యాలు నిర్మాణంవరకూ విశ్రమించబోమని అందరూ ప్రతిజ్ఞ గైకొనాలి అని శ్రీ రంగారెడ్డి ఉద్బోధించారు.

హైద్రాబాద్ కేంద్ర సహకార యూనియన్, హైద్రాబాద్ సహకార ఇనరల్ ఇన్సూరెన్స్ సొసైటీ, ఇండస్ట్రియల్ కోఆపరేటివ్స్ ఫెడరేషన్, హైద్రాబాద్ చేనేత కేంద్ర సహకార సంఘాల కార్యాలయాల్లో శ్రీ మాధవరావు అన్వారీ పతాకోత్సవం జరిపారు. బొగ్గుల కుంటలోని ఎం.ఎం. బాలికా మాధ్యమిక పాఠశాల, వినోబా రాత్రి పాఠశాల, కందస్వామి మార్కెట్ క్రాస్‌రోడ్‌లలో శ్రీ జి శ్రీరాములు పతాకాన్ని ఎగురవేశారు, వందేమాతరం రామచంద్రరావు, మగన్ చంద వేదిప్రసంగించారు.

ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయంలో జరిగిన ఉత్సవ సభకు మాజీ గవర్నర్ డా॥ పట్టాభి సీతారామయ్య అధ్యక్షత వహించారు. కుటీర పరిశ్రమల పునరుద్ధరణమే నిరుద్యోగ సమస్యా పరిష్కార మార్గమని ఆయన ఉద్బోధించారు. ప్రిన్సిపాల్ శ్రీ పోలిరెడ్డి స్వాగతం చెప్పారు

హైదర్షాకోట్‌లోని కస్తూర్బా శిక్షణ కేంద్రంలో ఎ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీ అల్లూరిసత్యనారాయణరాజు పతాకోత్సవం జరిపారు. ఈ మధ్య జబ్బుపడిన తర్వాత కోలుకొని ఆయన సభలకు హాజరు కావడం ఇదే మొదటి సారి. తిరిగి గాంధేయ వాతావరణములో తాను పని ప్రారంభిస్తున్నందుకాయన హర్షిస్తున్నానన్నారు, మహాత్ముని నాయకత్వాన స్వాతంత్ర్యోద్యమం ప్రారంభించి ఉక్కుమనిషి సర్దార్ పటేల్ నాయకత్వాన సంఘటిత పరిచి ప్రధాని శ్రీ నెహ్రూ నాయకత్వాన ముందంజ వేస్తున్న మనకు ఋషివంటి డా॥ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షుడుగా ఉండడం మహాప్రసాదమని శ్రీ అల్లూరి పేర్కొన్నారు. శ్రీమతి జ్ఞానకుమారి హెడా స్వాగతోపన్యాసమిచ్చారు.

పలుచోట్ల ఉత్సవాలు

ఉభయ నగరాల్లో నేడు అనేక చోట్ల జరిగిన స్వాతంత్ర్యోత్సవాల వార్తలు చేరుతున్నాయి.

సహకార శాఖామంత్రి శ్రీ నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్ హుమాయూన్ నగర్ ప్రాంతంలో పతాకాన్ని ఎగురవేశారు,

భారత్ నర్సింగ్‌హోం అండ్ క్లినిక్ ఆఫ్ డా॥ రాజపుట్ (కల్వకుర్తి)లో డా॥ డి. కె. రాజపుట్ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

భోలక్‌పూర్ (ముషీరాబాద్)లో మాజీ నికింద్రాబాద్ మేయర్ శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికను విజయవంతం చేయడానికి ప్రధానినెహ్రూను బలపరచాల్సిందిగా ఆయన ఉద్బోధించారు.

అంబరు పరిశ్రమాలయము షాఅలీబండాలో శ్రీరామకృష్ణ ధూత్ అధ్యక్షతన ఝుండావందనం జరిగెను. పరిశ్రమాలయములో త్రివర్ణ రోజు జరిగిన వడుకు పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానములు వచ్చిన వారికి బహుమతులు పంచిపెట్టబడెను. భూదాన కార్యకర్త శ్రీ లక్ష్మణం ప్రసంగించిరి. తదనంతరం ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు అంబరు చరఖా ప్రధానముగా స్త్రీలకు ఏ విధముగా ఉపయోగకరమో వివరించుచు గ్రామరాజ్య స్థాపన గురించి వ్యక్తి స్వావలంబన గురించి ఆయన ఉపన్యసించిరి.

చిక్కడపల్లి ఆంధ్ర విద్యాలయ హైస్కూలులో హోం మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి జండా ఆవిష్కరణ గావించిరి. పుర ప్రముఖులు, బాల బాలికలు పాల్గొనిరి తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. కన్నారెడ్డి శ్రీ టి. రాజమల్లారెడ్డి స్వాతంత్ర్య దినోత్సవమును గురించి మాట్లాడిరి జాతీయ గీతముతో సభ ముగిసినది. బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టబడెను-

ఆసఫ్‌నగరంలో శ్రీ మదజ్జాదాధి భట్ట వెంకటరైనులు పంతులుచే త్రివర్ణ పతాకము ఎగురవేయబడినది. గాంధీగారి విగ్రహమునకు శ్రీ యం. నరసింహము, మండల కాంగ్రెసు కోశాధికారి పుష్పమాల వేశారు. ప్రార్థన సమావేశములు జరుపబడి పిల్లలకు మిఠాయిపంచబడెను. ప్రస్తుతం మన భారతదేశములోగల ఆర్థిక స్తోమతను గురించి పంతులుగారు శ్రీ దడవైకృష్ణమూర్తి (మాజీ సిటీ కాంగ్రెసు ప్రతినిధి) ఉపన్యసించిరి.

నల్లగొండ తాలూకా కాంగ్రెసు కార్యాలయావరణలో స్వాతంత్ర్య దినోత్సవము నేటి ఉదయం జరిగెను. జాతీయ జెండా ఎగురవేయబడింది. శ్రీ చాడ గోపాలరెడ్డి (తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు) జెండాను ఎగురవేశారు. తరువాత మాజీ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. నారాయణరెడ్డి మనం సాధించినది స్వల్పమేననీ యింకా మనంచేయవలసిన కార్యక్రమములు చాలాఉన్నవిలని ఉద్బోధించారు.

ఆర్థిక స్వాతంత్ర్య సాధన బాధ్యత యువజనులది

ముఖ్యమంత్రి ఉద్బోధ

హైదరాబాద్, ఆగస్టు 14

'వెనుకటి తరంవారు స్వాతంత్ర్యం కోసం పోరాడి సాధించారు. ఈ తరం వారిక మహోక్ష్మని దేశాభ్యుదయ పథకాన్ని అమలుపరిచేందుకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించాల్సిన బాధ్యతను గైకొనాలి, అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ యువజనోత్సవాల్ని ప్రారంభిస్తూ నేడు ఉద్బోధించారు. రాష్ట్ర భారత సేవక సమాజ ఆధ్వర్యాన యీ ఉత్సవాలు మహిళా కళాశాల ఆవరణలో జరుగుతున్నాయి.

సమావేశానికి హాజరైన యువజనులను ద్యోతిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఏకలక్ష్యంతో సుశిక్షిత క్రమశిక్షణతో ముందంజ వేస్తే భారతదేశం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించగలదని అన్నారు. రాష్ట్ర యువజనులమీద గురుతర బాధ్యత ఉన్నదంటూ ముఖ్యమంత్రి అనేక విషయాల్లో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకన్న వెనుకబడి ఇన్నాళ్లూ నిర్లక్ష్య పరుపబడి ఉన్నదనీ మన రాష్ట్రాభ్యుదయానికై మన శక్తి సామర్థ్యాలను మన సహజ సంపత్తులనూ వినియోగ పరచుకొని పనిచేయాలనీ అన్నారు. ప్రధాని నెహ్రూ నాయకత్వాన ప్రపంచ రాజ్యాల్లో నాయకత్వస్థాయిని పొందిన భారతదేశం సమధికాభ్యున్నతిని సాధించుకోడానికి ఎంతో కృషి చేస్తున్నట్లాయన పేర్కొన్నారు.

యువజనోత్సవ సంఘం అధ్యక్షుడు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి స్వాగతోపన్యాసమిచ్చారు.

అధ్యక్షత వహించిన స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు కేంద్ర ప్రభుత్వమందు రాష్ట్రాల్లో ప్రభుత్వాలపైన విశ్వాసముంచి ముందంజ వేయాల్సిందిగా కోరారు. రవాణా మంత్రి శ్రీ మందుముల నరసింగరావు ప్రసంగిస్తూ భిన్నత్వంలోని ఏకత్వాన్ని ఆధారపరచుకొని దేశమందలి అజ్ఞానాన్ని, దారిద్ర్యాన్ని, అనారోగ్యాన్ని నిర్మూలించడానికి కృషిచేయాలని అన్నారు.

ఉత్సవ సంఘ కార్యదర్శి శుభాభినందనలు చదివారు.

(ఎ. ఎస్. ఎస్.)

జూలియట్ క్యూరీ మృతి

ప్యారిస్, ఆగస్టు 16

ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త జూలియట్ క్యూరీ (వయస్సు 58) ఈనెల 14వ తేదీన ఇక్కడ ఒక ఆసుపత్రిలో చనిపోయాడు.

జూలియట్ క్యూరీ 1935 లో భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి పొందాడు. 1946 నుండి 1950 వరకు అతడు అణుశక్తి ఫ్రెంచి హైకమిషన్ అధినేతగా పనిచేశాడు. జూలియట్ క్యూరీ ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు, ప్రపంచశాంతి సంఘాధ్యక్షుడు కూడా.

.....

నెల్లూరుజిల్లాలో మెదడు వాపు వ్యాధికి 14 గురి మృతి

నెల్లూరు, ఆగస్టు 16

నెల్లూరులోను నెల్లూరు పరిసరాలలోను 15 గురికి మెదడువాపువ్యాధి సోకి అందు 14 గురు చనిపోయినట్లు జిల్లాకలెక్టరు తెలియజేస్తున్నారు. అధికారులు వ్యాధివ్యాప్తి నిరోధానికి కృషిచేస్తున్నారు.

...—

పాము కడుపులోకి జొరబడినందున మృతి

బెల్‌గ్రేడ్, ఆగస్టు 16

బాబినో అను ఒక యుగోస్లావియా గ్రామంలో పొలంలోనిద్రిస్తున్న అహిజాతోని కిక్ అను కర్షకయువతి నోటిలోనికి ఒక పాము ప్రవేశించి లోనికి జొరిపడినందున ఆమె మరణించింది. ఆమె కేకలువిని లేచివచ్చినభర్త పామును బయటికిలాగ ప్రయత్నించి విఫలుడై తుదకుదాన్ని ఖండించగలిగాడు ఆసుపత్రిలో ఆపరేషన్‌కు ఆమెను సిద్ధం చేస్తుండగా ఆమె చనిపోయింది

కార్మికప్రతినిధులతో రౌండుటేబిల్ సమావేశం

శ్రీ టి. అంజయ్య సూచన

హైద్రాబాద్, ఆగస్టు 16

ఈనెల 27 వ తేదీనుండి జరుపడానికి కార్మికులు తలపెట్టిన సమ్మెను ఉపసంహరింపజేసే ప్రయత్నంగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కార్మిక ప్రతినిధులు, కార్మికమంత్రి పాల్గొనగల రౌండ్‌టేబిల్ సమావేశం జరిపించాలని ఐ.ఎన్.టి.యు.సి ప్రముఖుడు శ్రీ టి. అంజయ్య (ఎం.ఎల్.ఏ) ఒక సూచన చేశారు.

'కావేయకలదురాకాలసర్వము'

స్వాతంత్ర్యోత్సవాల మధ్యనే ప్రపంచ ప్రమాదస్థితి

ఎర్రకోటవద్ద పతాకవందనం సలిపి దేశస్థులకు ప్రధాని శ్రీనెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 15

భారతదేశం యావత్తూ యీ ఉదయాన మేల్కొనే సరికి త్రివర్ణపతాకాలు కనువిందుగా కన్పించడమూ ప్రభాత ఫేరీల్లోని బృందగానాలు శ్రవణపేయంగా విన్పించడమూ ఒక్క భారత రాజధానీ నగరంలోను రాష్ట్రాల కేంద్రాల్లోనే కాకుండా దేశం మూలమూలలా కుగ్రామాలలో కూడా జరిగింది.

ఉదయభానుని తరుణ కిరణాల వెల్గులో భారత ప్రధాని శ్రీనెహ్రూ ఎర్రకోటమీద మువ్వన్నె జండా ఎగురవేసి తన స్వాతంత్ర్యదిన సందేశాన్ని అందజేశారు.

ఉదయమే వేలాది ప్రజలు ఎర్రకోటవద్ద మైదానంలోచేరారు ప్రధాని నెహ్రూ ఎర్రకోటకు రాగానే గౌరవ వందనం సమర్పించ బడింది. ఇందు సైనికులు నౌకా వైమానిక దళాలు మూడూ పాల్గొన్నాయి. పోలీసు విభాగంకూడా చేర్చబడింది.

తర్వాత 31 శతఘ్నులు పేలుతుండగా జాతీయ గీతాలాపన జరుగుతుండగా ప్రధాని నెహ్రూ త్రివర్ణ జాతీయపతాకాన్ని ఎగురవేశారు.

వెంటనే సమీపంలోగల జుమ్మా మసీదునుండి చాందినీ చౌకునుండి వేలాది పావురములను విడిచి పెట్టారు. అవి ఆకాశమంతానిండి శాంతి చాందినీని ఏర్పాటు చేశాయి.

ఈ పతాక వందనోత్సవానికి మంత్రులు, ఎం పి లు, ప్రముఖపౌరులు, అధికారులు, విదేశీ రాయబారులు హాజరయ్యారు.

భారత ప్రధాని నెహ్రూ పతాక వందనానంతరం ప్రసంగిస్తూ దేశాన్ని స్వాతంత్ర్య గమ్యానికి చేర్చిన ప్రముఖులకు ముఖ్యంగా ఆ మహామహుడు గాంధీమహాత్మునికి జోహార్లర్పించారు.

ఎర్రకోట ఒకనాడు పరాధీనతకు చిహ్నంగా నిలిచిఉండేది, కానీ ఈనాడది స్వాతంత్ర్య చిహ్నంగా నిలబడింది. అందువల్ల ప్రతియేడు మనం ఎర్రకోటను సమీపించి మన వాగ్దానాలన్నింటినీ నిద్దుష్టంగా నెరవేర్చాలన్న ప్రతిజ్ఞను పునర్నవం చేసుకోవాలిలని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు.

ఈనాడు ఈ స్వతంత్ర వాతావరణంలో స్వేచ్ఛావాయువులు పీలుస్తూ జన్మించిన వేలాది స్వేచ్ఛా శిశువులకు గాంధీజీ పేరు ఒక మంత్రం. ఆయన గాథ ఒక పురాణగాథ. మన స్వాతంత్ర్య చరిత్ర ఒక కథమాత్రం కాదు, అది ఒక గుణపాఠం. సర్వ కాలాలా మనకు ఋజుమార్గాన్ని చూపేది మన స్వాతంత్ర్య చరిత్రయే అని ప్రధాని తన ఉపన్యాసంలో అన్నారు

శ్రీ నెహ్రూ 11 సంవత్సరాల క్రితం మొదటిసారి మువ్వన్నె జండా ఎర్రకోటపై గర్వంగా ఎగిరిన సంఘటనను జ్ఞప్తికితెచ్చి అది భారత దేశ చరిత్రలోనే కాదు యావత్ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేక విశిష్ట దినమన్నారు. శాంతి అహింసల ద్

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి

17-8-1958 ఆదివారమునుంచి 23-8-1958 శనివారము వరకు

గ్రహగతి:-మేషములో కుజ, కేతువులు- కర్కాటకములో శుక్రుడు-- సింహములో రవి, బుధులు-తులలో గురు, రాహువులు-వృశ్చికములో శని-సింహ, కన్యా, తులా, వృశ్చికములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి,కృతిక 1 పా.

ఈవారము నష్టముతోప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైనకాలము, ఆరోగ్యం మేలుగా ఉంటుంది. కాని చిత్త చాంచల్యము, భేదము, దరిద్రదశ,దుఃఖము,భయాందోళనలు సంప్రాప్తమవుతవి. 18, 19, 20 తేదీలు మంచివి. అశ్విని-మనస్సు నకు అధైర్యము. 17 బంధుదర్శనము ధనసిక్కచ్చి. 22 ఇష్టమిత్రగోష్ఠి ప్రియ వస్త్రధారణ. భరణి-మనోవిభ్రాంతి. 18 ఇష్టమిత్రగోష్ఠిఅన్యసహాయాపేక్ష. 22 బంధుదర్శనము అన్యస్థల నివాసము. కృత్తిక-వాటాకాది చిత్రవిచిత్రములయందు ఆసక్తి. 18 బంధుదర్శనము ధనలాభము 22 బంధుదర్శనము శుభవార్తలను వినుట 23 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పా.

ఈవారం ఆనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. శుభప్రదమైనకాలం. సుఖముద్విగుణీకృతముగా ఉంటుంది. కాని శ్లేశము, దుఃఖము, దండుగల సంతాపము లోకులచూపులో తేలికతనము సంప్రాప్తమవుతవి. 20,21,22,23 తేదీలు మంచివి. రోహిణి-యత్నకార్యదీక్ష. 19 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. 23 బంధుదర్శనము ధనలాభముఇష్టమిత్రగోష్ఠి క్షేమవిలాసము, మృగశిర-యత్నీకృత కార్యసాధనము. 19 బంధుదర్శనము అధిక వ్యయము. 23 బంధుదర్శనము ధనలాభము.

మిధునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది అదృష్టము పట్టేరోజులు, కార్యములు జయప్రదముగా నెరవేరుతవి సంపద్యోగము ఇనుమడించి యుంటుంది. సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది, కాని హాని, వ్యయము మోపు అవుతవి. 22, 23 తేదీలు మంచివి. ఆర్ద్ర-సంగీత సాహిత్యసరసనల్లాపాలయందు ఆసక్తి 20ఇష్టమిత్రగోష్ఠినీచ కార్యప్రీతి పునర్వసు-సాధు సజ్జన సందర్శనము. 20 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ

కర్కాటకము:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతోప్రారంభమయి నష్టముతో అంతమవుతుంది ఆరోగ్య ప్రదమైనకాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఎడతెగని వ్యయమే కాకుండా నష్టము కూడా సంభవించగలదు. కలహము, భీతి అనే పీడలుంటవి. 18 వ తేదీ మంచిది పుష్యమి-ఆకస్మికధనవ్యయం. 21 ఇష్టమిత్రగోష్ఠి శరీరపీడ. ఆశ్లేష-కించిద్ధనలాభము. 17 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 21 బంధుదర్శనం మృదు మధురపదార్థ భక్షణము.

సింహం:

మఘ,పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారంసుఖంతోప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది.ఐశ్వర్యప్రదమైనకాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని స్థానచలనము, నిర్బంధ పరిస్థితి,అనారోగ్యము విడువని వ్యయము, ఆపద, కలహము సంప్రాప్తమవుతవి. 20 వతేదీ మంచిది. మఘ-రాజకీయ వ్యవహార భీతి. 17 బంధుదర్శనము దూరవార్తాశ్రవణం. 22 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. పుబ్బ-రాజకీయ వ్యవహారాటంకము. 18 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము. 22 బంధుదర్శనము మతిమరపు. ఉత్తర-మిత్రజనవళ కార్యానుకూల్యము. 18 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. 22 బంధుదర్శనము జ్యోతిష విద్యా ప్రసంగము, 23 ఇష్టమిత్రగోష్ఠి చిత్ర వస్త్రధారణ.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1,2పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము, లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద్యోగము ఎడతెగకుండా ఉంటుంది. కాని ఆరోగ్యము బాగుండదు. కలహము, భీతి, విడువని వ్యయము, హాని సంప్రాప్తమవుతవి. 22,23 తేదీలు మంచివి. హస్త-నష్టధనప్రాప్తి 19 ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము 23 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి వినోద క్రీడాసక్తి చిత్త-మిత్రజనసహాయము. 19 బంధుదర్శనము అమితాహార భక్షణము. 23 బంధుదర్శనము, ధనలాభము.

తుల:

చిత్త3,4 పాదములు, స్వాతి, విశాఖ 1,2, 3 పాదములు.

ఈవారముప్రమోదముతోప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్య ప్రదమైన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కలహము, అవమానము, త్రిపుట, హాని, ద్విగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి. స్వాతి- నూతనకార్యనిర్మాణము, 20 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము విశాఖ- స్వప్రజ్ఞా కార్యాలోచనము. 20 బంధు దర్శనము భోజనము వల్ల నీరసము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది, జయప్రదమైన కాలము, శత్రువులు నశించిపోతారు, లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. స్త్రీ లాభము ఒనగూడుతుంది. కాని ఆపద, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి. 17వ తేదీ మంచిది. అనూరాధ- వంచకులయిన మిత్రులవల్ల మోసము. 21 ఇష్టమిత్రగోష్ఠి విచిత్రవస్తుసందర్శనము, జ్యేష్ఠ విచిత్ర వస్తులాభము, 17 ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలనువినుట, 21 బంధుదర్శనము శుభవార్తా ప్రసంగము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. కార్యవిఘ్నము,శోకము, దరిద్రదశ, శ్లేశము, భీతి, వైకల్యము సంప్రాప్తమవుతవి ఇట్లున్నా లాభము ఇనుమడించి యుంటుంది. 18వ తేదీ మంచిది. మూల- యత్నీకృత కార్యాలన్యము. 17 బంధు దర్శనము దేవతాభక్తి. 22 ఇష్టమిత్రగోష్ఠి నిర్మలమనస్సు, పూర్వాషాఢ- ధనవిషయమై ప్రయత్నము, 18 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము, 22 బంధుదర్శనము నాట్య సందర్శనము, ఉత్తరాషాఢ- రాజకీయ వ్యవహార జయము, 18 బంధుదర్శనము ధనలాభము. 22 బంధుదర్శనము వర్తకజన స్నేహము, ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు. శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతోఅంతమవుతుంది. లాభప్రదమైన కాలము, సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని విరోధము, హాని, అనారోగ్యము, శ్లేశము, శత్రుభీతి, ధనసష్టము సంప్రాప్తమవుతవి. 20, 21 తేదీలు మంచివి. శ్రవణం- రాజకీయ వ్యవహార జయము, 19 ఇష్టమిత్ర గోష్ఠి శుచిమైన వస్త్రధారణ, 23 బంధుదర్శనము మానసోల్లాసము, ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము. ధనిష్ఠ- మహామహుల మైత్రి, 19 బంధుదర్శనము అప్రియ వార్తాశ్రవణము, 23 బంధుదర్శనము, సంగీత సరసనల్లాపములు.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు,

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము, లాభము ఎడతెగకుండా ఉంటుంది. సంతానశ్రేయస్సు ఒనగూడుతుంది. కాని అనారోగ్యము, సంతాపము, వ్యసనము, క్లేశము, వైరము సంప్రాప్తమవుతవి. 22, 23 తేదీలు మంచివి. శతభిషం- స్వధీకారాభివృద్ధి, 20 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము, పూర్వాభాద్ర- ప్రయత్నముతో కార్యసాధనము. 20 బంధుదర్శనము చంచల మనస్సు.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పా, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము శత్రువులు నశించిపోతారు. ఆభరణ ప్రాప్తి యుండగలదు, కాని కుటుంబపీడ, విడువని వ్యయము, ప్రమాదము, హాని సంప్రాప్తమవుతవి. 17, 18 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర- అకారణశత్రుత్వము,21ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము. రేవతి- ఆత్మబంధు వైషమ్యము, 17 ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్యప్రయత్నము, 21 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము



A. B. C. బ్రాండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ & బ్రాస్ పాత్రలు.
మిక్కిలి సరసమైన ధరలు: హోల్ సేల్ ధరలకు
వెంటనే వ్రాయండి.
పనియన్ బైసికిల్ కాంపొనెంట్స్
స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారు చేయువారు
161, యరవాడ- పూనా.

పబ్లిక్ వర్క్సు శాఖ ఆంధ్రప్రదేశ్

1 తక్కింద ఉదహరించిన పనులకుగాను సీలు వేసిన టెండర్లు నాగార్జునసాగర్ కుడి కాలువ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరువారిచే-హాల్ కాలనీ విజయపురి నార్తులో - వారి ఆఫీసునందు ది. 11-9-58 సాయంత్రము 4 గంటల వరకు తీసికొనబడును.
2. టెండరు ఫారముల ఖరీదు అమ్మకం పన్నుతో సహా రు 16.32 - పదహారు రూపాయల ముప్పది రెండు పయాసైనలు.
3. టెండరు ఫారములకు దరఖాస్తు ది. 30-8-58 లోపుగా పంపవలయును.
4. టెండరు ఫారములు ది. 2-9-58 తరువాత యివ్వబడవు.
5. కంట్రాక్టు ఫారము యల్ యస్.
6. టెండరు ఫారముల ఖరీదు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నెం. III విజయపురి నార్తువారి పేర చెల్లించి డ్రాఫ్టు టెండరు ఫారముల దరఖాస్తుతో జతపరచి పంపవలయును.

వ.నెం.	పని పేరు	బయానా ధనం డిపాజిట్టు	సెక్యూరిటీ డిపాజిట్	కాలపరిమితి
1.	నాగార్జునసాగర్ కుడికాలువ 12,693 నుండి 25,330 వరకు త్రవ్వుట	50,000	50,000	18మాసములు
2.	డిటో 20/7 టు 21/5	30,000	30,000	12 ,,
3.	డిటో 21/5 టు 22/3	15,000	15,000	12 ,,
4.	డిటో 29/0 టు 29/4	10,950	10,950	12 ,,
5.	డిటో 28/4 టు 29/0	10,950	10,950	12 ,,

సం. యు. ఎ. రహమాన్
సూపరింటెండింగ్ ఇంజనీర్.

7వ సంయుక్త వారము
రూప్‌కళా పిక్చర్స్
* పర్వరిష్ *
తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, నజీర్ హుసేన్. లలితాఫావర్, రాధాకృష్ణ.
ప్యాలెస్ & కమల్
హైద్రాబాద్. హైద్రాబాద్.
నేడు 3 ఆటలు : 3-30, 6-30 మరియు 9-30 గం॥
(Trupix) మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

మనిషి - మహర్షి

-- రచన --

శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

22

(త్రిమండలాలు)

అగ్నిమండల
మౌనునలుపే
శశిసుమండల
మెసగు నెరుగుము
పాపకుండే
రూపునీలమె
అర్కమండల
మౌనులేవోయ్ !
పాపలోపలి
దీపకళయే
అట్టికళను
నన్నట్టినిక్కుశె
మరుగు నెరిగెడి
మహితరూప
మెల్లరికుపది
యెరుక ఔనోయ్ !
ఓయిమనిషీ !
ఓ మనిషీ !

23

(పచ్చి దానందాలు)

అనవ రతమును
అనిమిషితమై
సత్యకళలో
నిత్యమౌకళ
దేహమందలి
దాహమయమగు
ఇంద్రియాదుల
యెల్లలోకము
సత్తసంబడు
ఉత్తకాదిది-
చిత్తబిందువు
నిత్యదీప్తుల
పాపపేరున
పరగితనలో
చిత్తుగా కడు
చెలగుపోయీ !-
చరాచరాలు
తరాలు నిలిచి
తథ్యమెల్లను
మిథ్యయౌనని
నిష్కళన్ వలె
నెగడు జ్యోతిది
నిండు రూపము
నీవుగా-నెల
వొందునదె-ఆ
నందమౌనోయ్ !
ఓయి మనిషీ !
ఓ మనిషీ !

24

(తత్త్వమసి)

విపుల దీధితి
నెపుడు వెలుగుచు
తనరు తేజమె
"త"త్వదమ్మోయ్ !
"త్వం" పదమ్మున
వరలులేవోయ్
పాంపుజీవ
త్వంపు బిందువె !
అట్టిబిందువు
నందుడెందము
కదలకుండగ
మెదలకుండగ
నిలిపిలోపలి
కళనుగల-ని
ష్కళనుకానుగ
వెలగు పరముగ
అగుపరమ్మదె
"అసి" పదమ్మోయ్ !
ఓయి మనిషీ !
ఓ మనిషీ !

25

(నాద బిందుకళలు)

నలుపులోనే
నాదముండుమ
నలుపులోపల
కల-సునీలపు
పిన్నపాపయె
బిందువౌనోయ్ !
బిందువందు అ
మందగతిమై
వెలుగు వెలుగే
కళ అనంబడు
అట్టికళ ను
న్నట్టినిక్కుశె
పరగుశాశ్వ
పరబ్రహ్మము
అగుపర బ్ర
హ్మమ్మె ఔనోయ్ !
మన పరబ్ర
హ్మమ్మె ఔనోయ్ !
ఓయి మనిషీ !
ఓ మనిషీ !

26

(ఇళాదులు బాహ్యదృష్టికి)

ఎడమ భాగం
బికళు వెలవోయ్ !
పింగళకు కుడి
అంగమౌనోయ్ !
కన్ను బొమ్మల
కున్న నడుమయె
ఔను స్థానం
బలను సుమ్నకు
మధ్యనాళ
మ్మదే ఔనోయ్ !
అదేభూమ
ధ్యమ్ము లేవోయ్ !
ఓయి మనిషీ !
ఓ మనిషీ !

27

(ఇళాదులు అంతర్దృష్టికి)

నల్లగుడ్డే
వెల్లనిళగా
కన్నునలుపున
నున్న నీలపు
బిందువౌనోయ్
పింగళనగా
పాపలోగల
చూపుకందని
సూక్ష్మరంధ్రము
చొచ్చి చెలగుచు
మొగాలనిండి
జగాలనిండి
పూజ్యమై-పరి
పూర్ణమౌచును
వెలుపలను-లో
పలనుసైతము
వెలుగు నదియే
ఆలను సుమ్నోయ్ !
మధ్యనాళ
మ్మదే ఔనోయ్ !
అదే భూమ
ధ్యమ్ము లేవోయ్ !
బ్రహ్మరంధ్రం
బదేనోయీ !
మేరు శిఖరము
పరంజ్యోతియు
ఔను అదియే
ఔను నిజమోయ్ !
ఆట్టి జ్యోతిని
ఆత్మలోపల
కన్నవాడే
మిన్నఔనోయ్ !
గణ్యుడౌనోయ్ !
ధన్యుడౌనోయ్ !
ఓయిమనిషీ !
ఓమనిషీ !

(సశేషం)

'నాగొడవ'

"కాళోజీ"

స్వాతంత్ర్యం బన సఖుడా!
సైరవిహారంబు కాదు
సైరవిహారుల కెప్పుడు
స్వాతంత్ర్యం బచ్చిరాదు.
బాధ్యత యెరుగని స్వేచ్ఛ
జ్ఞానిపత్య లక్షణము
బాధ్యత యెరిగిన స్వేచ్ఛ
స్వాతంత్ర్యపు రక్షణము.
చిచ్చుల విడి వర్తనమే
స్వేచ్ఛాస్వాతంత్ర్యం బని
భావించెడి వారినెవరు
బాధ్యతగల పౌరు లనరు.
నీతి యుక్తమైన శ్రమము
చేతగాని వారందరు
జాతిధనము దిగమింగెడి
"బాతాఖానీ" చేతలు.
రాజకీయములు సట్టా
బాజారనుకొను వారికి
చేతికిన్న కాసు కాని
కాజేయుచె కర్తవ్యము,
ఉమ్మడి సంసారంబున
నమ్మకంబులేని వారు
నమ్మక ద్రోహము "తప్పని
నమ్మరు" నమ్మించుతారు.
పనిదొంగలు పరభృతులు
ప్రతి పదేండ్ల కొక్కసారి
ఆవాళాలో చేరువారు
జాతిధనము కాజాలరు,
పాడికి, కాడికి అందని
దూడలు, కోడెలు, గైతుకు
పశము కాని పశికాలు
పశుధనము కాజాలవు.
పచ్చని చేలను మేయుచు
చిచ్చుల విడిగా తిరిగెడి
దొంగగొడ్లు యేరికైన
బెంగ, బెడద, చేటుగూర్చు.
విత్తనాల గింజలతో
విందు లారగించువారు
విత్తి, పెంచి, పండించెడి
చిత్తవృత్తి మెచ్చలేరు.
నూటికి యెనుబది అయిదు
మేటికాపులుండు పుడమి
కూటికి విచ్చము యెత్తుట
లోటెకాదు విగ్గుచేటు.
అజ్ఞంచెడి వారులేక
ఆరగించు వారుండిన
అమర తరువు, కుబేరాస్తి
అగలేవు, అంతమొందు.
చిచ్చులవిడి వర్తనంబు
విశృంఖల జీవనంబు
సంఘ జీవితమున కెపుడు
సంక్షోభము, సంహారము.
శక్తిమంతులగు వారలు
శక్తివంచనంబు లేక
శ్రమంజేర్చునాడు కాని
జాతిధనము పెంపొందదు.
స్వాతంత్ర్యం బన సఖుడా!
సైరవిహారంబు కాదు
సైరవిహారుల కెప్పుడు
స్వాతంత్ర్యం బచ్చిరాదు.

నోటీసు

అబ్కారీ మొహతీమీం కార్యాలయం
నిజామాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

1958-59 సంవత్సరానికి- 1368 ఫసలీ—అబ్కారీ చేలం, జిల్లా ముస్తకరలో దిగువ పేర్కొన్నవిధంగా ది 30—8—58 నుండి 2—9—58 వరకు జరుగును. చేలములో పాల్గొనదలచినవారు నిజామాబాద్ లోని జిల్లా అబ్కారీ మొహతీమ్ కార్యాలయం నుండి కావలసిన వివరములు పొందవచ్చును.

30—8—1958 .. నిజామాబాదు, బోధన్
31—8—1958 .. ఆర్మూరు
1—9—1958 .. కామారెడ్డి, యల్లారెడ్డి
2—9—1958 .. బాన్సువాడ

సం. అబుకారి మొహతీమీము
నిజామాబాదు.

క్యాటరింగ్ కంట్రాక్టర్ల నుండి టెండర్లు

బేగంపేట, పోలీసులైన్స్ వద్ద గల రోత్ బిల్డింగ్ నందు 30 నుండి 35 మందికి, టెడ్ టీ, ఫలహారము, లంచి, సాయంత్రపు టీ మరియు డిన్నర్ సప్లయిచేయుటకుగాను క్యాటరింగ్ కంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. వంట సౌకర్యములు గలవు. కార్కరి, కట్లరి, రూమ్‌సర్వీసు కంట్రాక్టర్లే ఏర్పాటుచేయవలెను. రేట్లు ప్రతివ్యక్తి పద్ధతిపైన చేయవచ్చును. సీల్డు టెండర్లు చీఫ్ ఇంజనీర్ ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషను, బేగంపేట వారికి 23—8—1958 వరకు అందజేయవలెను. పదార్థముల జాబితాగురించి ఇతర వివరములకు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్‌తో సంప్రదించవలెను.

నేటి రాత్రి నేటి రాత్రి
ఇంపైన సంగీతము సొంపైన నృత్యము [illegible] చిత్రం.
ఓ. పి. నయ్యర్ ఉత్తమ సంగీతముతో
మిత్ర ప్రొడక్షన్స్
"ఫాగున్"

తా॥ మధుబాల, భారత్‌భూషన్, జీవన్, నిమీ, ధుమల్ కాము
బహుమతిపొందిన సంగీత దర్శకుడు:
ఓ. పి. నయ్యర్.
అశోక్ హైద్రాబాద్. నేడు 4 ఆటలు: 12-30, 2-30, 6-30, 9-30 గం॥
లిబర్టి హైద్రాబాద్. నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
మనోహర్ - సికింద్రాబాద్. నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
Trupix

నేటి రాత్రి నేటి రాత్రి
"అరేబియన్ నైట్స్" నుండి గైకొనబడిన మహత్తర కథావస్తువు.
గోల్డెన్ మూవీస్ సమర్పించు
'సిమ్ సిమ్ మర్జీనా'
తా॥ షకీల్, మహీపాల్, హీరాలాల్, మారుతి, హెలెన్, నిరంజన్‌శర్మ, రూప్‌మాల మరియు తివారి.
ప్లేట్ హైద్రాబాద్. పిక్చర్ హౌస్ హైద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30. 6-30, 9-30 గం॥
(Trupix) విజయ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
ఏ.వి.ఎం వారి
భూకైలాస్
(తెలుగు)
షీష్‌మహల్ - అమీర్ పేట.
ఆటలు; 2-45, 6-0 మరియు 9-30 గం॥
(Trupix) కర్నాటక ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
అనుపమా ఫిల్మ్స్
"ఎమ్. ఎల్. ఎ."
(తెలుగు)
తా॥ సావిత్రి, సూర్యకళ, గిరిజ జగ్గయ్య, గుమ్మడి, రమణారెడ్డి,
దర్శకత్వము: తిలక్.
సాగర్ టాకీస్- హైద్రాబాద్.
నేడు 2-30 గం॥ మ్యాటినీ.
(Trupix) విజయా విడుదల.

9 వ మహత్తర వారము.
ఈగల్ ఫిల్మ్స్
"అజి-బస్-యుక్రియ"
తా॥ గీతాబాలి, సురేష్, జానీవాకర్, కమల్ మెహర, ఆగా.
రాయల్ - హైద్రాబాదు.
(Trupix) మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

ప్రకటన

25-8-1958 నుండి పికెట్‌గార్డెన్ సమీపములో బాల్టన్‌రోడ్ జంక్షన్ నుండి బోలారంరోడ్ జంక్షన్ వరకు గల క్లబ్ స్థలము భాగమును తీసివేయవలసి యున్నందున, ఈ రోడ్డు పైన అన్ని క్లబ్ రాకపోకలు 25-8-1958 సోమవారము నుండి పనిపూర్తి అగువరకు పూర్తిగా మూసివేయబడును.

సం. ఎస్. మజుందార్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
సికింద్రాబాద్ కంటోన్మెంట్.

సికింద్రాబాద్,
తే॥ 12-8-1958

4 వ సంయుక్త వారము

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడచుచున్నది.
నగరములోనల్ల గొప్ప ఆకర్షణమైన చిత్రం.

ప్రభా పిక్చర్స్

ఆడపెత్తనం

తా॥ అంజలీదేవి, ఎ. నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, గుమ్మడి, కన్నాంబ, సూర్యకళ.

దర్శకత్వం :- ఆదుర్తి సుబ్బారావు.
సంగీతము :- యస్.రాజేశ్వరరావు & వేణు.

దీపక్ & ప్యారడైజ్
హైదరాబాదు. సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు:- 2-30, 6-0 మరియు 9-30 గం॥
రామాటాకీస్ - వరంగల్.
(CIMA) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

జెమినీవారి,

'ఇన్‌సానియత్' [హిందీ]

తా॥ దిలీప్‌కుమార్, మీనాకుమారి, దేవానంద్, ఆగా, జిప్సి.
నేడు 3 ఆటలు: 3-00, 6-30 మరియు 9-30 గం॥

మిస్రా సికింద్రాబాదు

నేటిరాత్రి నేటిరాత్రి

ఉత్తమ చిత్రములలో మేటి చిత్రము,

రాజ్‌కమల్ కళామందిర్‌వారి

మౌసి

It's Rajkamal

నటవర్గము:- వందన (నూతనతార), సుమతి గుప్తా, రేష్మ తదితరులు.

దర్శకత్వం: ప్రభాత్ కుమార్.
సంగీతం: వసంత్ దేశాయి.

వాల్‌టర్ డి కలర్ కార్టూన్‌కూడా చూపించబడుచున్నది.

ప్రభాత్ హైదరాబాద్ ఫోన్: 4543.
నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
సోమవారమునుండి ఆదివారమువరకు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

అలంకార్ సికింద్రాబాద్ ఫోన్; 6230.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(CIMA)

రాష్ట్రపతి సన్మానము పొందిన పండితుల లఘు పరిచయం

శ్రీ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి 92 సంవత్సరాల వయోవృద్ధుడు; ఆయన ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి. సంస్కృతం తెలుగు ఈ ఉభయ భాషలలోను గొప్ప పండితుడు. సారస్వతరంగంలో ఆయన ఆక్రమిస్తున్న ప్రముఖ స్థానానికి పరిగణనగా ఆయనకు మహామహోపాధ్యాయ, కవిసార్వభౌమ, కళాప్రపూర్ణ అనే బిరుదాలు సమర్పించబడ్డాయి. శ్రీ కృష్ణమూర్తి శాస్త్రి దీర్ఘకాలిక గ్రంథకర్త. ఆయన సుమారు 225 తెలుగు కావ్యాలు రచించారు. రామాయణం, మహాభారత, భాగవతాలను తెలుగు కావ్యాలుగా అనువదించారు.

ఆయన దేశంలో అనేకచోట్ల శతావధానం కూడా చేశారు.

డాక్టరు పాండురంగ వామన్ కాణే

డాక్టరు పాండురంగ వామన్ కాణే వయస్సు 78 ఏళ్ళు. సంస్కృతంలో ప్రముఖ విద్వాంసుడు. ధర్మశాస్త్రం సంస్కృత కవిత్వ విమర్శన గ్రంథాల చరిత్రకు సంబంధించిన గ్రంథాలనేకం రచించారు. దర్శన శాస్త్రం, చరిత్రలలో కూడా ఆయనకు అభినివేశం ఉంది

డాక్టరు కాణే న్యాయశాస్త్రంలో మాస్టరు పట్టా, సారస్వతంలో డాక్టరేటు పట్టాపుచ్చుకున్నారు. సారస్వత రంగంలో ఆయన ఆక్రమిస్తున్న ప్రముఖ స్థానానికి పరిగణనగా, ఆయన రాజ్యసభకు నామినేటు చేయబడ్డారు.

డాక్టరు కాణే 1948 లో నాగపూర్‌లో జరిగిన అఖిల భారత ప్రాచ్య మహాసభకు 1957లో వాల్తేరులో జరిగిన భారతీయ చారిత్రిక మహాసభకు అధ్యక్షత్వం వహించారు.

1949 లో ప్యారిస్‌లోను, 1951లో ఇస్తాన్‌బుల్‌లోను, 1954 లో కేంబ్రిడ్జిలోను జరిగిన అంతర్జాతీయ ప్రాచ్య భాషా పండితుల మహాసభకు ఆయన భారత ప్రభుత్వ ప్రతినిధిగా హాజరైనారు.

1953–56 సంవత్సరాల మధ్యకాలములో సంస్కృత సారస్వతంలో తలమానికం వంటి దనదగిన గ్రంథాన్ని రచించినందుకు సాహిత్య అకాడెమి డాక్టరు కాణేకు 5000 రూపాయలు బహుమతి ప్రదానం చేసింది.

డాక్టరు పాండురంగ కాణే 1947 నుండి 1949 వరకు బొంబాయిలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా పనిచేశారు. అనేక కళాశాలలలో సంస్కృతంలోను, న్యాయశాస్త్రంలోను ప్రొఫెసరుగా పనిచేశారు.

శ్రీ విధుశేఖర్ భట్టాచార్య

శ్రీ విధుశేఖర్ భట్టాచార్య వయస్సు 85. ఆయన దేశమంతటా పేరు మోసిన సంస్కృత విద్వాంసుడు. పాలి, ప్రాకృతం, టిబెట్టు భాషలలో ఆయన ఎంతో పరిశోధన చేశారు వైశాలి ప్రవర్తిల్లిన బౌద్ధమత చరిత్రలో ఆయన నిష్ణాతుడు. ఈ విషయాన్ని గురించి ఆయన ప్రామాణికమైన గ్రంథాలకం రచించారు.

డాక్టరు రవీంద్రనాథ్ టాగూర్‌తో 27 వత్సరాలు ఆయన సహవసించారు. శ్రీ భట్టాచార్య శాంతినికేతనంలోని విశ్వభారతి విద్యాలయంలో సంస్కృత శాఖాధిపతిగా పనిచేశారు. ఆయన ఆపదవిలో ఉండగా, సిల్వెన్ లెవీ, వింటర్నిట్జు, లేస్నీ, తెరొమొనుజి ప్రభృతి ప్రముఖ ఆచార్యులు శాంతినికేతన్‌వద్ద, ఆయనతో కలిసి పరిశోధనలు సాగించారు. శ్రీ భట్టాచార్య కొంతకాలంపాటు కలకత్తా విశ్వవిద్యాలయంలో సంస్కృతంలో ఆశుతోష్ ప్రొఫెసరుగా కూడా పనిచేశారు. అంతేకాక పాట్నాలో జరిగిన అఖిల భారత ప్రాచ్య మహాసభ వైదిక విభాగానికి అధ్యక్షత వహించారు. వారణాసిలో జరిగిన ప్రభుత్వ సంస్కృత కళాశాల 150వ వార్షికోత్సవానికి కూడా అధ్యక్షత వహించారు.

పండిట్ గిరిధర్ శర్మ చతుర్వేది

పండిట్ గిరిధర్ శర్మ చతుర్వేది వయస్సు 75 సంవత్సరాలు. అన్ని భారతీయ దార్శనిక శాస్త్రాలలోను ఆయన ఆచార్యుడు. వైదిక పౌరాణిక సారస్వతాన్ని గురించి అనేక గ్రంథాలు ఆయన రచించారు. రఘువంశంపై ఒక భాష్యం కూడా వ్రాశారు. సంస్కృత భాషకు ఆయన చేసిన సేవకు పరిగణనగా, ఆయనకు మహామహోపాధ్యాయుడు, వాచస్పతి అనే బిరుదాలు బహూకరించబడ్డాయి.

డాక్టరు మహమ్మద్ జుబైర్ సిద్దీకి

డాక్టరు సిద్దీకి కలకత్తా విశ్వవిద్యాలయంలో ఇస్లాం సంస్కృతి శాఖకు అధ్యక్షుడు. "హదీ"లను గురించి చాలా పరిశోధన చేశారు. టాల్మిక్ వంటి అనేక ప్రముఖ గ్రంథాలకు ఆయన సంపాదకుడు. అంతేగాక ఆయన అనేక గ్రంథాలు రచించారు హదీలను గురించి యూరోపియన్ పండితులు వ్రాసిన గ్రంథాలను ఆయన అవలోకనం చేసి విమర్శలు వ్రాశారు.

రాంపూర్‌లోను, మద్రాసా అలియాలో ఆయన విద్యాభ్యాసం చేశారు. లాహోరులోని ప్రాచ్యకళాశాలలో అరబ్బీ, పార్సీ, ఇస్లాం సంస్కృతులను గురించి అధ్యయనం చేశారు. దరిమిలాను కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో పి హెచ్. డి. పట్టా పుచ్చుకున్నారు.

డాక్టర్ సిద్దీకి లక్నో విశ్వవిద్యాలయంలో అరబ్బీ డిపార్టుమెంటుకు అధ్యక్షులుగాను, ప్రొఫెసరుగాను పని చేశారు.

31 మంది పోలీసు ఆఫీసర్లకు రాష్ట్రపతి పతకాల బహూకరణ

కూడా

ప్రశంసనీయమైన సేవ చేసినందుకుగాను 31 మంది పోలీసు ఆఫీసర్లకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన రాష్ట్రపతి పతకాలు సమర్పించారు.

రాష్ట్రపతి పోలీసు, ఫైర్ సర్వీసుల పతకం పొందిన వారిలో ఈ క్రింది వారు ఉన్నారు:- పోలీసుఇన్‌స్పెక్టర్ జనరల్, బొంబాయి, ఆస్థాన బీహారు స్పెషల్ పోలీసుల తాలూకు డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్‌లు, కేంద్ర గూఢచారి సంస్థ డిప్యూటీ డైరెక్టరు, స్పెషల్ పోలీసు సూపరింటెండెంటు, బొంబాయి, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు బీహారు.

పోలీసు మెడలు పొందిన వారిలో ఇద్దరు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్‌లు, ఇన్‌స్పెక్టర్ జనరల్ అసిస్టెంటు; ముగ్గురు పోలీసు సూపరింటెండెంట్లు, 5 గురు డిప్యూటీ సూపరింటెండెంట్లు, సూపరింటెండెంటు 1 గురు అసిస్టెంటు సూపరింటెండెంట్లు, 5 గురు ఆఫీసర్లు; 4 గురు ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఒక హెడ్ కాన్‌స్టేబుల్, ఒక కానిస్టేబుల్ ఉన్నారు.

పోలీసు పతకం పొందిన శ్రీ నిప్పాణి నరసింహమూర్తి (పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్, పోలీసు అసిస్టెంట్ కమిషనర్, కైరాంబాంబ్, సిటీ పోలీసు హైదరాబాద్), శ్రీ పిగి సుబ్బయ్యనాయుడు వీరాస్వామి (అఫీషియేటింగ్ పోలీసు ఇన్‌స్పెక్టర్, మద్రాసు), శ్రీ నూరని వెంకటాచలం చింతామణి (కేంద్ర హోం శాఖ ఇంటలిజెన్స్ బ్యూరోలో డిప్యూటీ ఇంటలిజెన్స్ ఆఫీసరు)లు తెలుగువారు.

—....

పెదవిపై వాడేవారికు

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైదరాబాదు, ఆగస్టు 16

120- శేర్లు. పల్లా ఒక్కంటికి		
దొడ్డుబియ్యం	52-8-0	55-0-0
నెంబర్లు కొ॥	56 0-0	60-0-0
పాంబర్లు కొ॥		
కూకలు	82-0-0	41-0-0
వరంగల్ సాం॥ పా॥	69-3-0	71-0-0
కందులు పెద్దవి		
కందులు చిన్నవి		
మినుములు	49 8-0	50-0-0
పెసగలు	46-9-0	47-0-0
శెల్లం	42-0-0	51-0-0
పెద్దశెల్లలు		
తెల్లజొన్నలు	38 0-0	41-0-0
పర్పజొన్నలు		38-0-0
మిరపకాయలు	150-0-0	10 -0-0
పసుపు	57-0-0	59-0-0
పుల్లిగడ్డ కొ॥	15-0-0	22-0-0
చింతపండు కొ॥	44-0-0	57-0-0
నల్లవులువలు		
తెల్లనువ్వులు	100-0-0	112-0-0
నర్దలు		88-0-0
బోధన్‌శక్కర	(నం॥18)	107-0-0
పెద్దకందిపప్పు	78-0-0	80-0-0
చిన్నకందిపప్పు	70-0-0	73-0-0
పెసరపప్పు	58-8-0	59-0-0
పెసరపప్పు	70-0-0	80-0-0
మినుపపప్పు	72-0-0	72-8-0
లంకపిండి	62-0-0	62-8-0
ఆముదాలు		63-0-0
12 శేర్ల మణుగు		
అల్లం	8-0-0	9-0-0
యెల్లిగడ్డ	12-0-0	18-0-0
పల్కు సూపె		17-0-0
ఆలుగడ్డలు	5-2-0	5-4-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

ప్రకటన

కల్వకుర్తి మున్సిఫ్ మేజిస్ట్రేటి కోర్టులో
కేసు నెం 4/8 Of 1958

శ్రీ సయ్యద్ మహమద్ అబ్బాస్ రజ్వీ
ఎమ్. ఎ. ఎల్. ఎల్. ఎమ్. మున్సిఫ్ మేజిస్ట్రేటి కల్వకుర్తి.

క్లెయిమ్:- రు. 417–4–8 వసూలుకు డిక్రీ. సోమిశెట్టి, వెంకటకిష్టయ్య, తండ్రి లక్ష్మీనారాయణ కులం కోమటి వృత్తి వ్యాపారము నివాసం కొత్తపల్లి తాలూకా కొల్లాపూర్.

వైజ్

వీరభూమ బ్రహ్మయ్య తండ్రి కోనయ్య, కులం కోమటి వయస్సు 52 సం॥ వృత్తి వ్యాపారము. నివాసము కొత్తపల్లి ప్రస్తుత నివాసము రఘుపతిపేట, తాలూకా కల్వకుర్తి.

పైన పేర్కొనబడిన డిక్రీహోల్డరు సూట్ నెం. 10/3 Of 1955 లో డిక్రీపొందిన రు. 417–4–8 ల వసూలుకొరకు పై కోర్టులో పిటీషను దాఖలుచేసియున్నాడు. మరియు పై ఎగ్జిక్యూషను పిటీషనులో నీకు నోటీసులు పంపగా అవి నీకు ముట్టక వాపసువచ్చియున్నవి. కావున నీవు 1959 సెప్టెంబరు 1 వ తేదీన ఈ కోర్టులో హాజరయి ఎగ్జిక్యూషను గ్రాంటు చేయనికారణము చూపుటకు ఉత్తరువు ఇవ్వనైనది.

ఈ నోటీసు నా సంతకముతో కోర్టుముద్రతో 11-8-1958న జారీ చేయబడినది.

హాఫీజ్: మున్సిఫ్ మెజిస్ట్రేట్
కల్వకుర్తి.

14 వ సంయుక్త వారము

తా॥ యన్. టి. రామారావు, అంజలి, రేలంగి, . వగైరా.

రీగల్ హైదరాబాద్.
రాజేశ్వర్ సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు :- 2-30, 6-30, మరియు 9-30 గం॥
జి. ఆర్. టాకీస్ హనుమకొండ
(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయము ప్రారంభోత్సవము

నల్లగొండ, ఆగస్టు 16

నల్లగొండలో ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయానికి, జిల్లా కలెక్టరు శ్రీ శ్రవణకుమార్ యీ నెల 11 న ప్రారంభోత్సవము చేశారు. ప్రభుత్వము ఈ గ్రంథాలయమునకు రు. 17200 గత సంవత్సరపు మార్చి నెలలోనే యిచ్చారు. కాని అప్పుడు గ్రంథాలయానికి అవసరమగు సామగ్రులు లేవు ముఖ్యముగా గ్రంథాలయానికి భవన వసతిలేదు. సహకార శాఖవారి సహకారముతో ఆ కొరతలు తీరిపోయినవి. నల్గొండలో తగినన్ని గ్రంథాలుగల గ్రంథాలయము లేకపోయెను. ఇప్పుడు ఆ కొరత కూడా తీరినది అని నమ్ముచున్నాను అని జిల్లా కలెక్టర్ అన్నారు.

ఆ తరువాత గ్రంథాలయ సభ్యుడు ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ పులిజాల రంగారావు ఈ విధముగా అన్నారు: "గ్రంథాలయోద్యమమే రాష్ట్రీయానికి, స్వాతంత్ర్య సమరానికి నాంది. గతించిన సామ్రాజ్య వాదుల కాలములో గ్రంథాలయానికి వెళ్ళి వచ్చిన వారిని రాజద్రోహులుగా భావించేవారు, గ్రంథాలయోద్యమమునకు కారకులయిన వారు, శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు, కీ॥ శే॥ శ్రీ సబ్బవీసు లక్ష్మీనరసింహారావుగారు వీరు ఇరువురు చేసిన కృషివల్లనే గ్రంథాలయోద్యమము అభివృద్ధిని సాధించినది. భారతదేశములో చదువులేనివారు చాలా సంఖ్యలో యున్నారు. కనుక చదువుకున్నవారు, చదువురాని వారిని ప్రోత్సహించి అక్షర జ్ఞానము చేకూర్చుట ప్రతి భారతీయుని బాధ్యత, కర్తవ్యం".

ఆ తరువాత కొందరు ప్రముఖులు ప్రసంగించిన పిదప గ్రంథాలయ కార్యదర్శి, మరియు జిల్లా విద్యాశాఖాధికారి అగు శ్రీ రామదాసు కృతజ్ఞతలతో సభ ముగిసినది.

ఆలిండియా రేడియో హైదరాబాద్

ఆలిండియా రేడియో, రాక్ ల్యాండ్స్, హైదరాబాద్ నందు సైకిళ్ళు, మోటార్ సైకిళ్ళ రక్షణకుగాను 1958 సెప్టెంబర్ 20 తేదీ సా॥ 4-0గం॥ వరకు టెండర్లు కోరబడుచున్నవి. దరఖాస్తుఫారములు, టెండర్లు పంపుటకు నిబంధనలు షరతులు, స్టేషన్ డైరెక్టరు, ఆలిండియా రేడియో, రాక్ ల్యాండ్స్ సైఫాబాద్, హైదరాబాద్, వారి నుండి పొందవచ్చును.

D. A. 675(2).

వేలం నోటీసు

(1) సౌత్ చాందా ఫారెస్టు డివిజన్ బొంబాయి రాష్ట్రము.

(2) పూర్వము పరిధిలో ప్రకటించిన కోప్ సేల్సుయొక్క అమ్మకపు నోటీసుకు బదులు దిగువ చూపిన వేలం నోటీసును చదువుకోగలరు.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, సౌత్ చాందా డివిజన్ (బొంబాయి రాష్ట్రము) యందు 1958 సెప్టెంబరు 4, 5 తేదీలు ప్రతిరోజు ఉ॥ 11-0గం॥ మరియు అవసరమయితే తరువాత రోజులలోను దిగువ చూపబడిన అడవుల వేలం అమ్మకము జరుపబడును.

(1) చాందా జిల్లా యొక్క ధాబ మార్కండ, ఆహేరి, సిరొంచ మరియు రేపన్‌పల్లి రేంజీలు మరియు నాందేడ్ జిల్లా రాజూర రేంజీల స్టాండింగ్ కోప్స్
(2) ధాబ, ఆహేరి రేంజీల స్టాండింగ్ ఖైర్ కోప్స్
(3) ధాబ, మార్కండ, ఆహేరి, రాజూర మరియు సిరొంచ రేంజులలో ఫెల్డుకోప్స్.
(4) మార్కండ, సిరొంచ, సిర్‌పిల్లి, ఖామ్‌రగర్ అల్లపల్లి మరియు పిడిగుండం రేంజుల డిపోలాట్లు
(5) రాజూర మరియు సిరొంచ రేంజుల కొరిఫారెస్టుల ఉత్పత్తి పూర్తి వివరములకు దిగువ కార్యాలయములో సంప్రదించండి.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
సౌత్ చాందా డివిజన్.

కుష్ఠు బొల్లి

సమస్త చర్మవ్యాధులు

మేహపొడ, స్పర్శజ్ఞానము లేని మచ్చలు, సెగ సవాయి మొదలగు సుఖవ్యాధులు, ఇంద్రియస్కలనము, స్వప్నదోషము, స్త్రీల ఋతుదోషములు మూర్ఛ. మూలశంఖ. అతీసారము, మొండి దగ్గులు మొదలగు సమస్త వ్యాధులకు అమోఘమైన చికిత్స. 1920లో స్థాపింపబడి 38 సంవత్సరముల నుండి ఏకధాటిగా సేవచేయుచున్న ఏకైక కంపెనీ రెడ్డి అండ్ కో.' యని తెలుసుకొని, ఇతర నకిలీ కంపెనీలుచూచి మోసపోకండి మాలౌషధములనే సేవించి శాశ్వత ఆరోగ్యమును బడయండి, మీ ప్రాణములతో జూదమాడకండి. నేడే మా క్యాటలాగు కొరకు వ్రాసి తెప్పించుకొండి, క్యాటలాగు ఉచితం.

రెడ్డిఅండ్‌కో.' [రిజిస్టర్డు]
గోపాలపురం తూర్పుగోదావరి జిల్లా
(ఆంధ్ర ప్రదేశ్)
బ్రాంచి ఆఫీస్: 3560 కింగ్స్‌వే, సికిందరాబాద్.

ప్రకటన

1958 సెప్టెంబరులో కాంపౌండర్ల పరీక్ష
ఆంధ్ర ప్రదేశ్

విశాఖపట్టణంలో ఆంధ్ర వైద్యకళాశాలలోను, గుంటూరు వైద్యకళాశాలలోను, హైదరాబాదులోని ఉస్మానియా వైద్యకళాశాలలోను. 19–9–1958వ తేదీన, తరువాత రోజులలోనూ ఆంధ్రప్రదేశ్ కాంపౌండర్ల పరీక్ష జరుగుతుంది.

అభ్యర్థులు రు. 12ల–పన్నెండు రూపాయల–ట్రెజరీ రసీదుతో సవా నిర్ణీత ఫారములో 30-8-1958న గానీ, తత్పూర్వంగానీ హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసుల డైరెక్టరుకు అందునట్లు దరఖాస్తులు పంపుకోవలెను.

పూర్తి వివరాలు, సమీపంలోగల జిల్లా వైద్యాధికారులు, లేక ఆమధ్యలు సూపరింటెండెంట్ల కార్యాలయంలోని నోటీసు బోర్డుల మీది తెలుసుకోవచ్చును.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసుల డైరెక్టరు
ఆంధ్ర ప్రదేశ్

విజయవంతమైన 4 వ సంయుక్త వారము.
నేడే మీ కుటుంబములతో తప్పక చూడండి.

మెహతాబ్ ఫిలిమ్స్‌వారి

కభీ అంధేరా - కభీ ఉజాలా

తా॥ కిశోర్, నూతన్, శేఖర్, చిత్ర, లలితాపవార్, కె.ఎన్. సింగ్, యాఖుబ్, మదన్‌పురి, టున్‌టున్, ఛోటు, దూబే, కేసరి, హెలెన్, కుంకుం, రతి (కొత్తతార)

దర్శకత్వం:- సి.పి.దీక్షిత్. సంగీతం:- ఓ.పి.నయ్యర్.

దిల్‌షాద్ హైదరాబాద్. నేడు 3 ఆటలు: 3-15, 6-30, మరియు 9-30 గం॥
అజంతా సికింద్రాబాద్. నేడు 3 ఆటలు: 3 30, 6-30, 9-30 గం॥
మరియు రమేష్ నిజామాబాద్.

[Cima] (జాగృతి ఫిలిమ్సు విడుదల)

ఆగస్టు 22 నుండి అద్భుతమైన విడుదల.

కుటుంబములకు సాటిలేని ఉత్తమ పదార్థము.
ప్రతివారు తప్పక చూడవలసిన చిత్రము.

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచిరోజులు

[తెలుగు]

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, రాజసులోచన, గిరిజ, వేణు.
ఒకే పర్యాయం:

సాగర్ హైదరాబాదు.
రాజేశ్వర్ సికింద్రాబాదు.
మరియు: మార్కండేయ వరంగల్. మరియు రమేష్ నిజామాబాద్.

(CIMA) రాజశ్రీ పిక్చర్స్.

Edited Printed and Published by N. Narotham Reddy M A for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A. P)